

మేడారంలో విస్తరణ పనులు షురూ



మేడారంలో చెట్లు తొలగిస్తున్న యంత్రం

తాడ్వాయి, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మేడారం సమ్మక్క- సారలమ్మల దేవస్థానం విస్తరణ పనులు శనివారం ప్రారంభమయ్యాయి. యంత్ర సహాయంతో దేవస్థానం పరిసరాల్లో అడ్డు ఉన్న భారీ వృక్షాలను తొలగించారు. గద్దెల వద్ద ఉన్న క్యూలైన్లను పక్కకు తీశారు. దేవస్థానం విస్తరణలో భాగంగా ముందుగా చుట్టూ ప్రాకారం పనులు పూర్తి చేయనున్నట్లు అధికారులు తెలిపారు. భక్తులకు తల్లుల దర్శనాలకు ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అంటున్నారు. సెప్టెంబరు 23న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మేడారం పర్యటించి దేవస్థాన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. వంద రోజుల్లో పనులను పూర్తి చేయాలని అధికారులను సీఎం ఈ సందర్భంగా ఆదేశించారు. అనంతరం సెప్టెంబరు 29న పూజారులు దేవస్థానంలో అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. శనివారం అవి ప్రారంభమయ్యాయి.

బొగత జలహోరు



బొగత ఈతకొలనులో జలకాలాడుతున్న పర్యాటకులు

ములుగు జిల్లా వాజేడు మండలం చీకుపల్లిలోని బొగత జలపాతం హోరెత్తుతోంది. ఒక వైపు వర్షం కురుస్తుండగా, మరోవైపు ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న నీటి ఉధృతితో శనివారం జలధారలు జోరందుకున్నాయి. వరుస సెలవులు కావడంతో పర్యాటకులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. భారీ వర్షంలోనూ జలపాతం అందాలను వీక్షించారు. ఈత కొలనులో జలకాలాడుతూ సందడి చేశారు.

-ఆంధ్రజ్యోతి, వాజేడు

ఆధార్‌లేని జీవితాలు

చదువుకు దూరమవుతున్న గొత్తికోయ పిల్లలు - 8లో

పత్తి రైతుకు గడ్డుకాలం

సీసీఐ కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో తీవ్ర జాప్యం



పత్తి విక్రయాల సీజన్ మొదలవుతోంది. గిట్టుబాటు ధరపై రైతులు గంపెడాశలు పెట్టుకున్నారు. శ్రమకు తగిన ప్రతిఫలం దక్కుతుందనే భరోసాతో ఉన్నారు. కానీ వాస్తవం వేరుగా ఉంది. గిట్టుబాటు ధర లేక కర్షకులు డీలా పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం క్వింటాల్ పత్తికి రూ.8,110 మద్దతు ధర ప్రకటించినప్పటికీ సీసీఐ కొనుగోళ్లు లేకపోవటంతో దళారులకు వరంగా మారింది. ఇప్పుడిప్పుడే మార్కెట్‌లోకి వస్తున్న కొత్తపత్తికి క్వింటాల్‌కు రూ.3వేల నుంచి రూ.7వేలలోపే ధర పలుకుతోంది. తేమ, తాలు, బెండు తదితర వాటి పేరిట దళారులు పత్తి ధరకు కోత పెడుతున్నారు. అకాల వర్షాలతో చేతికి వచ్చిన పత్తిని ఇంట్లో, చేల్లో నిల్వ చేసుకుని పరిస్థితి లేక దళారులకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తోందని అన్నదాతలు వాపోతున్నారు. అక్టోబరు 1వ తేదీ నుంచే సీసీఐ పత్తి కొనుగోళ్లు చేస్తుందని ప్రచారం జరిగినప్పటికీ జిన్నింగ్ మిల్లుల జాబ్‌వర్క్ టెండర్లలో పాల్గొనకపోవటంతో ఇప్పట్లో సీసీఐ కొనుగోళ్లు జరిగేనా? అనే అనుమానాలు రైతుల్లో వ్యక్తం అవుతున్నాయి.

■ ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్

పత్తి రైతుకు ధరల టెన్షన్ పట్టుకుంది. యూరియా కొరత, అకాల వర్షాలతో చిత్తైన అన్నదాతకు గిట్టుబాటు ధర కన్నీళ్లు తెప్పిస్తోంది. ఎన్నిసార్లు నష్టపోయినా.. ఎన్ని అప్పులైనా ఎన్నో ఆత్మహత్యలు జరిగినా.. ఎందుకో రైతుకు పత్తి పంటపైనే మక్కువ. రాష్ట్రంలో అత్యధికంగా ఉమ్మడి జిల్లాలోనే రైతులు పత్తి సాగుచేస్తున్నారు. 2023-24లో ఉమ్మడి జిల్లాలో 5.13లక్షల ఎకరాల్లో పత్తి సాగు కాగా, 2024-25లో 5,13,289 ఎకరాల్లో పత్తి పంటను సాగు చేశారు. ఈసారి 2025-26లో కూడా 5,14,904 ఎకరాల్లో పత్తి సాగు చేస్తున్నారు. గత ఏడాది కంటే స్వల్పంగా పత్తిసాగు ఉమ్మడి వరంగల్ జిల్లాలో పెరిగింది. వరుస నష్టాలను ఎదుర్కొంటున్నప్పటికీ రైతులు ఇతర వాణిజ్య పంటలకంటే పత్తి వైపే మొగ్గు చూపుతున్నారు. వరంగల్ జిల్లాలో 1,18,547 ఎకరాల్లో పత్తి పంట సాగు చేశారు. అలాగే హనుమకొండ జిల్లాలో 74,849 ఎకరాల్లో, మహబూబాబాద్ జిల్లాలో 82,639 ఎకరాలు, జనగామ జిల్లాలో 1,20,016 ఎకరాల్లో, భూపాలపల్లి జిల్లాలో 98,260 ఎకరాల్లో, ములుగు జిల్లాలో అత్యల్పంగా కేవలం 20,593 ఎకరాల్లో పత్తి పంటను సాగు చేశారు. మొత్తంగా ఉమ్మడి జిల్లాలో 5,14,904 ఎకరాల్లో పత్తి పంట సాగు చేస్తుండగా, 4,11,923 మెట్రిక్ టన్నుల పత్తి ఉత్పత్తి అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

- కొత్త నిబంధనలతో జాబ్‌వర్క్ టెండర్లకు దూరంగా జిన్నింగ్ మిల్లులు
- దళారులకు వరంగా మారిన కొత్త పత్తి కొనుగోళ్లు
- క్వింటాల్‌కు రూ.3వేల నుంచి రూ.7వేల వరకే ధర
- తేమ, తాలు, బెండు పేరుతో భారీగా ధరలకు దళారుల కోత
- వర్షాలకు నిల్వ చేసుకునే పరిస్థితి లేక తక్కువ ధరకు అమ్మకాలు
- కేంద్రం ప్రకటించిన రూ. 8,110 మద్దతు ధర ఎక్కడో...
- తెగని సీసీఐ, జిన్నింగ్ మిల్లుల నిబంధనల లొల్లి



సీసీఐ వర్సెస్ జిన్నింగ్ మిల్లర్లు

సీసీఐ కొత్త నిబంధనలు కొనుగోళ్లపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. 2022లో క్వింటాల్ పత్తికి రూ.14వేల ధర ఉండగా, అంతర్జాతీయ పరిణామాలతో పత్తి ధరలు భారీగా పడిపోయాయి. దీంతో రైతులు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కోసం సీసీఐపై ఆధారపడుతున్నారు. సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 58 జిన్నింగ్ మిల్లులను మార్కెటింగ్ శాఖ గుర్తించింది. వీటిలోనే సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుంది. 2023-24లో ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా సీసీఐ ద్వారా 22,11,873.78 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేయగా, (మిగతా 7వ పేజీలో)



పెట్టుబడి వచ్చేలా లేదు..

రెండు నెలలుగా కురుస్తున్న అకాల వర్షాలతో పత్తి పంట పూర్తిగా దెబ్బతింది. తెగుళ్లతో పత్తి పూత, కాత, ఆకులన్నీ రాలిపోతున్నాయి. ఎకరాకు రూ.50వేలకు పైగా పెట్టుబడి పెట్టినప్పటికీ 5క్వింటాల్ పత్తి దిగుబడి వచ్చే పరిస్థితి లేదు. దళారుల చేతిలో పత్తిని పెడితే కనీసం కూలీలకు ఇచ్చిన కూలీ డబ్బులు కూడా వచ్చే పరిస్థితి లేదు. ప్రభుత్వం సీసీఐ ద్వారా రూ.8,110మద్దతు ధరతో పత్తి కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలి.

- ర్యాకం రవీందర్, రైతు చిట్యాల, భూపాలపల్లి జిల్లా



‘చౌక’బారు ట్రిక్కు!

రేషన్ షాపుల వద్ద సన్న బియ్యం దోపిడీ

- తరుగు పేరిట కోత పెడుతున్న డీలర్లు!
- కోటా సరిగా రావడం లేదంటూ బుకాయింపు
- కాంట్రాక్టర్‌తో కుమ్మక్కై చేతివాటం
- లబోదిబోమంటున్న లబ్ధిదారులు
- పట్టించుకోని అధికారులు

భూపాలపల్లి కలెక్టరేట్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): దారిద్ర్యరేఖకు దిగువనున్న ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పక్కదారి పడుతోంది. చౌక దుకాణాల ద్వారా లబ్ధిదారులకు పంపిణీ చేయాల్సిన కోటాలో తరుగు పేరుతో జిల్లాలోని రేషన్ డీలర్లు కోత పెడుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్టర్ నిర్వాకంతోనే బియ్యంలో కోత పడుతోందని డీలర్లు బుకాయిస్తున్నారని తెలుస్తోంది. కాంట్రాక్టరే కోత పెట్టినప్పుడు సివిల్ సప్లయ్ అధికారులకు ఫిర్యాదు చేయడాల్సి ఉండగా డీలర్లు ఆ ఆలోచన చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. రేషన్‌డీలర్లు, బియ్యం కాంట్రాక్టర్ కుమ్మక్కై లబ్ధిదారులను ఇలా బోల్తా కొట్టిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

జిల్లాలో మొత్తం 1.28లక్షలు రేషన్‌కార్డులు ఉన్నాయి. 3.66 లక్షల మంది లబ్ధిదారులు ఉన్నారు. జిల్లాలోని 277 రేషన్‌షాపుల ద్వారా లబ్ధిదారులకు ప్రతినెలా కుటుంబ సభ్యులకు ఒకొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. ఇందు కు రాష్ట్ర ప్రభుత్వం 2,500 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రేషన్‌షాపులకు సరఫరా చేస్తోంది.

తరుగు పేరిట దగా!

తమ షాపులకు చేరిన బియ్యాన్ని లబ్ధిదారులకు డీలర్లు పంపిణీ చేయాల్సి ఉంటుంది. అయితే.. తరుగు పేరిట లేదా కోటా తక్కువ వచ్చిందనే సాకుతో ప్రతికార్డుకూ కిలో నుంచి 2 కిలోల వరకు రేషన్‌ను తక్కువగా ఇస్తున్నట్లు సమాచారం. సహజంగా రేషన్‌షాపుల వద్ద ఉండే ఎలక్ట్రానిక్ కాంటాలు ఈ–పాస్ మిషన్‌కు అనుసంధానమై ఉంటాయి. దీంతో ఎలక్ట్రానిక్ కాంటాలపైనే ఒక కిలో నుంచి రెండు కిలోల బాటులను పెట్టి తరుగు తీస్తున్నట్లు తెలిసింది. ఇలా కొందరు రేషన్ డీలర్లు చేతివాటం ప్రదర్శిస్తూ లబ్ధిదారులను వంచిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. తరుగు పేరిట రేషన్‌కు కోత పెట్టడంపై కొంత మంది లబ్ధిదారులు డీలర్లను నిలదీయగా ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్ తమకు తక్కువగా రేషన్ పంపించాడని దాటవేస్తున్నట్లు సమాచారం. దీంతో చేసేదేమీలేక (మిగతా 8వ పేజీలో)

రేషన్ కోత పెడితే కఠిన చర్యలు

- అశోక్ కుమార్, అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)



లబ్ధిదారులకు అందించే రేషన్ బియ్యంలో కోత పెడితే కఠిన చర్యలు తీసుకుంటాం. లబ్ధిదారులకు వచ్చే పూర్తి కోటాను డీలర్లు అందించాలి. అలా కాకుండా వివిధ కారణాలు చెప్పి తగ్గిస్తే సహించేది లేదు. రేషన్‌షాపులకు బియ్యం సరఫరా తక్కువగా వస్తే అధికారుల దృష్టికి తీసుకురావాలి. లబ్ధిదారులు తమకు రేషన్ సరిగ్గా ఇవ్వకుంటే ఫిర్యాదులు చేయాలి.

ప్రజల బాకీ తీర్చాలి

- హామీలు నెరవేర్చాకే 'స్థానిక' ఎన్నికల్లో ఓట్లు అడగాలి
- కాంగ్రెస్‌పై మాజీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి ఫైర్



బాకీకార్డును ప్రదర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

రేగొండ, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ ఎన్నికల్లో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు బాకీ పడిందని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి విమర్శించారు. ఆ బాకీని తీర్చాకే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. మండలంలోని రూపురెడ్డిపల్లి, దమ్మన్నపేట గ్రామాల్లో వెంకటరమణారెడ్డి శనివారం పర్యటించారు. కాంగ్రెస్ పాలనకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ రూపొందించిన బాకీ కార్డులను ఆయన ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు ఎన్నికల్లో గెలుపొందడానికి అనేక హామీలు ఇచ్చారని, అధికారంలోకి వచ్చి 21 నెలలు అవుతున్నా ఇంకా వాటిని నెరవేర్చడం లేదని దుయ్యబట్టారు. మహిళలకు రూ.2,500, కల్యాణలక్ష్మి పథకంలో భాగంగా తులం బంగారం, వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు ఆసరా పెన్షన్ పెంపు లాంటి హామీలను కాంగ్రెస్ విస్మరించిందని విమర్శించారు. ఓట్లు అడగడానికి గ్రామాల్లోకి వచ్చే కాంగ్రెస్ నాయకులను ప్రజలు నిలదీయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ పాపిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు హింగె మహేందర్, రూపిరెడ్డి చంద్రారెడ్డి, ప్రశాంత్, వినోద్‌కుమార్, ముద్దమల్ల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం



రాజేందర్ మృతదేహం

టేకుమట్ల, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కలికోట శివారులోని మానేరులో గల్లంతైన వ్యక్తి మృతదేహం శనివారం లభ్యమైంది. చిట్యాల మండలం గిద్దెముత్తారం గ్రామానికి చెందిన అజ్మీరా రాజేందర్ టేకుమట్ల మండలం కలికోట శివారులోని మానేరులో ఈనెల 2న గల్లంతైన విషయం విదితమే. మూడు రోజులుగా స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో ఎన్డీఆర్ఎఫ్ బృందాలు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలోనే శనివారం చిట్యాల మండలంలోని కాల్వపల్లి శివారులోని మానేరులో ఓ మృతదేహం ఉన్నట్లు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి ఎస్సై సుధాకర్ చేరుకొని పరిశీలించగా మృతదేహం రాజేందర్‌దిగా గుర్తించారు. పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

ఇంకా మొదలు కాలే..

- మద్యం షాపులకు దాఖలు కాని దరఖాస్తులు
- గత నెల 26న టెండర్లకు నోటిఫికేషన్
- తొమ్మిది రోజుల్లో ఒక్కటి కూడా రాని అప్లికేషన్
- ముగియనున్న గడువు

8వ పేజీలో..







ఫారెస్టు అధికారిని సన్మానిస్తున్న అర్చకులు

కాళేశ్వరాలయంలో సీసీఎఫ్ పూజలు

మహదేవపూర్, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి) : భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని ప్రముఖ దేవస్థానం కాళేశ్వరాలయాన్ని ఫారెస్టు చీఫ్ కన్జర్వేటర్ (సీసీఎఫ్) బి.ప్రభాకర్ శనివారం సందర్శించారు. అర్చకులు ఆయన్ను పూర్ణ కుంభ స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొన్న సీసీఎఫ్‌కు తీర్థ ప్రసాదాలు అందజేసి సన్మానించారు.

పెరిగిన గోదావరి

మహదేవపూర్, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి) : భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం వద్ద గోదావరి మళ్లీ పెరిగింది. ఐదు రోజులుగా తగ్గుముఖం పట్టిన గోదావరి శనివారం త్రివేణి సంగమం వద్ద ఉధృతమైంది. ఉదయం 9.70 మీటర్ల ఎత్తుతో ప్రవహించింది.

మేడిగడ్డ బ్యారేజీకి కొనసాగుతున్న వరద

4.06 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

మహదేవపూర్ రూరల్, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలో నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీకి వరద ప్రవాహం కొనసాగుతోంది. 4.06 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా 85గేట్లను ఎత్తి, అంతే నీటిని దిగువకు పంపిస్తున్నారు. బ్యారేజీ వద్ద నీటిమట్టం 5.30 మీటర్లు నమోదైంది.



WANTED
★ Wanted Car Driver for Balaji Hospital, Opp Ram Laxman Theater, SVN Road, Warangal. CellNo: 9849070601, 9700334443, 8522807243
AJW-17870

WANTED TEACHERS
★ Wanted Teachers to Teach 1st to 7th Class Maths, Physics, P.E.T, St.Theresa School E/M Nekkonda. Cell.No: 8801802586, 9397696508
AJW-243464

WANTED
★ Wanted Teachers to Teach Pre-Primary, Primary, Eng, Maths, Vp(Eng), P.E.T., Wardens F/M, Tutors 4:30 pm to 7:30 pm, Watchman Family, bus facility available from Chinthal bridge AVSHS, Dharmaram, Wgl. 9848672108, 9848181976
AJW-6653

WANTED
★ పెట్రోల్ బంక్‌లో పనిచేయుటకు "ఎయిర్ బాయ్స్" కావలెను. అడ్రస్: ఓరుగల్లు ఫ్యూయల్ స్టేషన్, హంటర్ రోడ్. సం॥ప్ర॥ 9848290109, 9985340543
AJW-7686

WANTED
★ మడికొండ (ధర్మసాగర్) దగ్గరలో ఉన్న పెట్రోల్ బంక్‌లో పనిచేయుటకు మంచి ఉత్సాహవంతులైన వర్కర్స్ కవలెను. సెల్: 8247771016, 8247771525
AJW-7683

WANTED
★ హెల్త్ ఇన్స్యూరెన్స్ పనిచేయుటకు మార్కెటింగ్ ఏజెంట్స్ కావలెను. Part Time/full Time, No age Limit. Cont: 7382323014
AJW-243434

PLOT FOR SALE
★ North Facing 150 Sqyds (30X45) located in TNGO'S KUDA Layout, 50 Meters from Kakatiya University Bypass Road surrounded by Houses. Cell.No: 9573886955, 9849732480
AJW-243421

PLOT FOR SALE
★ HNK-HYD Main Road, Near Bapuji Nagar S/F 180 Yrds (22x73) with old Construction 2 Shutters 3 Rooms Back. Cell.No: 9010858566, 9849018481
AJW-4339

HOUSE FOR SALE
★ హన్మకొండ, భవానీనగర్‌లో నందు 158 గజాల ఇండిపెండెంట్ ఇల్లు గ్రౌండ్‌ఫ్లోర్‌లో 2 BHK & 1st floor స్లాబ్ వేసి గల 2వ ఫ్లోర్‌లో పెంట్ హౌజ్ గల ఇల్లు అమ్మకమునకు కలదు ఆసక్తి కలవారు వెంటనే. సం॥ప్ర॥ 9493810355.
AJW-2955

PLOT FOR SALE
★ 300 గజాలు, East Facing, LRS Total Paid, Single Room with H.No: 28-5-474/2, చుట్టూ కాంపౌండ్ వాల్ With Gate సాయికృప కాలని రెడ్డిపురం ప్రాపర్టీ అమ్మకానికి కలదు. సం॥ప్ర॥ 9395561655
AJW-243148

HOUSES FOR SALE
★ Duplex House for Sale 140 Sq.Yards, Opp : Shyamala Gardens, TNGO's Colony, Road No: 6C & 6E. Cell.No 9949103115
AJW-243515

HOUSE FOR SALE
★ KU"X" Road Tata Motors Dream Land ఫంక్షన్‌హాల్ ఎదురుగా విశాల్ మార్ట్ ప్రక్కన అక్షర కాలని మెయిన్ రోడ్డుకు 200చ॥గ॥ G+2 నూతనంగా నిర్మించబడుతున్న అన్ని వసతులు గల ఇండిపెండెంట్ ఇల్లు అమ్మబడును. సెల్: 9849007864
AJW-243439

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

TO-LET
★ #1-7-1589 శ్రీనివాస నగర్, కాకతీయ కళాక్షేత్రం వెనకాల, హనుమాన్ గుడి ఎదురుగా 3rd ఫ్లోర్ 2BHK for family, 24/7 Water & అన్ని వసతులతో ఇల్లు కిరాయికి ఇవ్వబడును. Rent 6,500/-. Cell.No: 9395561655.
AJW-243512

LEASE / RENT
★ Wgl, Opp : CKM College Ground, Enumamula Road, 196 Sq.Yards Land Available for Lease / Rent. Cell : 9908577722
AJW-237447

RENT / LEASE
★ ఆఫీస్/బిజినెస్‌కు అనుకూలమైనది 1st ఫ్లోర్ ఆఫీస్ కొరకు అనుకూలమైనది మరియు 3rd ఫ్లోర్ మొత్తం ఖాళీ స్థలం (మీ అవసరానికి తగట్టు ఫర్నీచర్ ఏర్పాటు చేసుకోవచ్చు ఆఫీస్‌లకు కోచింగ్ సెంటర్‌లకు లేదా చిన్న బిజినెస్ కొరకు అనుకూలమైనది అడ్రస్ : 12-8-244/1, హంటర్ రోడ్ సంతోషిమాత ఆలయం వెనుక, రామన్నపేట, వరంగల్. సం॥ప్ర॥ 9849404363
AJW-243511

మ్యారేజ్ బ్యూరో
★ ఆర్య వైశ్యులకు, బ్రాహ్మణులకు వివాహ సంబంధములు కుదర్చబడును. ఫోటో, బయోడేటాలతో సంప్ర: ఎస్.వి. మ్యారేజిలింక్స్. WGL: 83175 09381, 83318 57429.
AJT-1650

BUSINESS OFFER
★ Pharma Franchisee, Qly:- Inter Above, Low Investment, High Profits, Headquaters :- WGL, HNK, PARKAL, Narasampet, MHBD, JGN, TRR, MULUGU. Cell.No:- 9849571995
AJW-6652

ఆరోగ్యం + ఆదాయం
★ ఆరోగ్యం + ఆదాయం రెండూ పొందండి. హెల్త్ & వెల్‌నెస్ రంగంలో అవకాశం. ఫ్లెక్సిబుల్ టైమ్ - ఇంటి నుంచే పని. పూర్తి ట్రైనింగ్ ఇస్తాం. నోట్ : మహిళలకు మాత్రమే. 18 సం॥పైన సం॥ప్ర॥ 8125984818.
AJW-243518

సైనసైటీస్ సతాయిస్తుందా...
★ నిరంతరం ముక్కు కారడం, తలనొప్పి, తుమ్ములు రావడం శ్వాసాడక పోవడం ఉంటే సంప్ర: డా॥ పప్పుశెట్టి శ్రీధర్, హోమియోఫిజీషియన్, హన్మకొండ బస్టాండ్, బాలసముద్రం రోడ్, ఫైర్ స్టేషన్ ఎదురుగా, హన్మకొండ. సం॥ప్ర॥ 9959638214
AJW-7685

సబ్సిడిపై సోలార్, డ్రిప్ పరికరాలు
★ సోలార్. డ్రిప్ పరికరాలు సబ్సిడిపై లభించును, సోలార్‌తో విద్యూత్ బిల్లు జీరో చేసుకోగలరు. సం॥ప్ర॥ 9441460636
AJW-243440

శ్రీరాజరాజ్వేర హోమియో క్లినిక్
★ సంతానం కావాలా ? హోమియో వైద్య చికిత్సకై సం॥ప్ర॥ 36 సం॥ల Exp డా॥ CH.జితేందర్ BHMS శ్రీ రాజరాజేశ్వర హోమియో క్లినిక్ Opp: న్యూ బస్టాండ్, హన్మకొండ. సం॥ప్ర॥ 9894117394.
AJW-7684

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ
9985400013
8978510273
9985411677
వరంగల్
9949638376
9985408173
జనగామ
9866431354
మహబూబాబాద్
9985418040
తొర్రూర్
9985418040
నర్సంపేట
9949638376
భూపాలపల్లి
9985401232
పరకాల
9985401232

ఇంకా మొదలు కాలే..

- మద్యం షాపులకు దాఖలు కాని దరఖాస్తులు
- గత నెల 26న టెండర్లకు నోటిఫికేషన్
- తొమ్మిది రోజుల్లో ఒక్కటి కూడా రాని అప్లికేషన్లు
- ముగియనున్న గడువు

కృష్ణకాలనీ, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): మద్యం దుకాణాల కొత్త టెండర్లకు ముహూర్తం కుదరడం లేదు. నూతన పాలసీలో భాగంగా దరఖాస్తులు చేసుకొనేందుకు భూపాలపల్లి ఎక్సైజ్ పరిధి (భూపాలపల్లి, ములుగు జిల్లాలు)లో ఎవరూ ముందుకు రావడం లేదు. గత నెల 26న ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం విదితమే. అప్పటి నుంచి ఒక్క దరఖాస్తు కూడా రాకపోవడంతో అధికారులు హైరానా పడుతున్నారు. మద్యం దుకాణాలను దక్కించుకొనే వారి కోసం ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు.

ముహూర్తం కోసమేనా..

నూతన ఎక్సైజ్ పాలసీ 2025-27కు సంబంధించి నోటికేషన్ జారీ అయిన నాడే దరఖాస్తుల స్వీకరణకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ నెల 18న గడువు ముగియనుంది. అయినప్పటికీ ఇప్పటి వరకు ఏ ఒక్క దరఖాస్తు కూడా రాలేదు. అయితే.. సరైన ముహూర్తం లేక దరఖాస్తుదారులు వేచి చూస్తున్నారా ? అనే చర్చ కొనసాగుతోంది. లేదా ప్రభుత్వం గత ఎక్సైజ్ పాలసీలో ఉన్న రూ.2 లక్షల రుసుమును ఈ ఏడాది రూ.3 లక్షలు చేయడంతో దరఖాస్తుదారులు భారంగా భావించి ముందుకు రావడం లేదా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. దేవీ నవరాత్రులు, దసరా పర్వదినాలు మంచి రోజులే అయినప్పటికీ ఒక్క దరఖాస్తు కూడా రాకపోవడం అధికారులను కలవర పెడుతోంది. మరోవైపు చివరి నాలుగైదు రోజుల్లోనే అధికంగా దరఖాస్తులు వస్తాయని కూడా భావిస్తున్నారు.

ఏర్పాట్లు చేయరేమి?

నూతన ఎక్సైజ్ పాలసీకి దరఖాస్తు చేసుకోవడానికి వచ్చే వారికి ఇబ్బందులు కలగుండా ఏర్పాట్లు చేయాల్సి ఉన్నది. కానీ, అలాంటివేమీ కానరావడం లేదు. కలెక్టరేట్ కార్యాలయంలోని మొదటి ఫ్లోర్‌లో ఉన్న ఎక్సైజ్‌శాఖ కార్యాలయంలో దరఖాస్తుల స్వీకరణ చేయనున్నట్లు అధికారులు ప్రకటించారు. అయితే. ఇక్కడ ఏ చిన్న ఏర్పాట్లు కూడా జరగలేదు. దరఖాస్తుదారులు ఫాం నింపడానికి గానీ, కూర్చోడానికి గానీ, వారితో వచ్చే వారు వేచి ఉండేందుకు గానీ సౌకర్యాలు కల్పించలేదు. తాగునీటిని సైతం సమకూర్చలేదు.

గత పాలసీకి 2161 దరఖాస్తులు

భూపాలపల్లి, ములుగు రెండు జిల్లాలో మొత్తంగా 59 మద్యం దుకాణాలు ఉండగా వీటికి గత పాలసీ 2023-25కు 2161 దరఖాస్తులు అప్పట్లో వచ్చాయి. ప్రభుత్వానికి దరఖాస్తుల రూపేణా రూ.43 కోట్ల 22 లక్షల ఆదాయం సమకూరింది. ఈ ఏడాది దరఖాస్తు రుసుమును రూ. లక్ష పెంచి రూ.3 లక్షలు చేసింది. దీంతో ఈ పాలసీకి ఎన్ని దరఖాస్తులు వస్తాయోననే చర్చ జరుగుతోంది. ఈ పాలసీకి దరఖాస్తులు తగ్గుతాయా.. పెరుగుతాయా అనే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది.

కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి

బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి నాగజ్యోతి

గోవిందరావుపేట, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి అన్నారు. మండల కేంద్రంలో శనివారం జరిగిన స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆరు గ్యారంటీ పథకాలు, 420 అమలుకాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, మహిళలు, నిరుద్యోగులు, సబ్బండ వర్గాలను మోసం చేసిందని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ శ్రేణులు ఐకమత్యంగా పనిచేసి ఏకాభిప్రాయంతో అభ్యర్థులను గెలించుకోవాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న మోసాలు, అమలుకాని హామీలిచ్చిన విధానాన్ని ప్రజలకు అర్థమయ్యేలా వివరించి ఎన్నికల్లో విజయం సాధించాలన్నారు.

గ్రామాల్లో కుల, మతాల మధ్య చిచ్చుపెడుతూ అభ్యర్థులను కాంగ్రెస్ నేతలు బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఇలాంటి వాటికి భయపడొద్దని, పార్టీ శ్రేణులు ధైర్యంగా ముందడుగు వేయాలని అన్నారు. అనంతరం ముద్రించిన కాంగ్రెస్ బాకీపడ్డ గ్యారంటీ కార్డులను ఆవిష్కరించారు. కాంగ్రెస్ ప్రజలకు బాకీపడ్డ గ్యారంటీ కార్డులను కార్యకర్తలు గ్రామగ్రామానా పంపిణీ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ పోరిక గోవింద్‌నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లకావత్ నర్సింహనాయక్, మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి, నాయకులు ఆలూరి శ్రీనివాసరావు, లావుడ్యా రాంచందర్, వెలిశాల స్వరూప, లకావత్ చందూలాల్, రవీందర్‌రెడ్డి, బత్తుల రాణి, ఇరుప విజయ, హనుమంతరావు, నాం పూర్ణచందర్, ఎ.రమేష్, తాటికొండ శ్రీనివాసచారి, కేదారి, అజ్మీరా సురేష్, వెంకన్న, చుక్క గట్టయ్య, మధు, వర్ధం చందర్‌రాజు, రుద్రబోయిన మల్లేష్, మాలోత్ గాంధీ, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ గ్యారంటీ కార్డులను ఆవిష్కరిస్తున్న నాగజ్యోతి

చెట్టుపై నుంచి పడి వ్యక్తి మృతి



శ్రీనివాస్ (ఫైల్)

ములుగు రూరల్, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): చెట్టుపై నుంచి పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన ములుగు మండలంలోని దేవగిరిపట్నంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన భూక్యా శ్రీను (42) కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. వృత్తిలో భాగంగా అదే గ్రామంలో చెట్టు కొట్టేందుకు కూలికి వెళ్లాడు. చెట్టు ఎక్కి కొమ్మలు కొడుతుండగా ప్రమాదవశాస్తూ కిందపడిపోయాడు. దీంతో స్థానికులు ములుగు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడని వైద్యులు నిర్ధారించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

కుటుంబ వ్యవస్థను కాపాడాలి

వరంగల్ క్రైం, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): కుటుంబ వ్యవస్థను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మహిళ పోలీస్‌స్టేషన్ అధికారులకు, సిబ్బందికి క్రైం ఏసీపీ సదయ్య సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ మహిళ పోలీస్ స్టేషన్-1ను శనివారం ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రస్తుత కేసుల స్థితిగతులు, నిందితుల అరెస్టుకు సంబంధించిన వివరాలను ఇన్‌స్పెక్టర్ సూర్యప్రకాష్‌ను అడిగి తెలుసుకున్నారు. గొడవలు పెట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు వచ్చే దంపతులకు కౌన్సెలింగ్ నిర్వహించి వారి మధ్య సఖ్యత కుదర్చడమే మహిళ పోలీస్‌స్టేషన్ లక్ష్యమని సూచించారు.

బాధితుడికి ఐ ఫోన్ అప్పగింత

వరంగల్ క్రైం, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న ఐ ఫోన్‌ను బాధితుడు హరికిషన్‌కు శనివారం సీఐ శివకుమార్ అందజేశారు. ఈ ఏడాది జూన్‌లో ములుగు క్రాస్ రోడ్డులో హరికిషన్ ఫోన్ పోగొట్టుకోగా సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకున్నాడు. ఫోన్‌ను ఐటీకోర్ టీం రఘుపతి ట్రేస్ చేసి సీఐ ఆధ్వర్యంలో బాధితుడికి అందజేశారు.

భర్త ఇంటి ఎదుట భార్య ఆందోళన

కృష్ణకాలనీ, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): తనను కాపురానికి తీసుకెళ్లడంలేదని ఓ మహిళ భర్త ఇంటి ఎదుట బైఠాయించి ఆందోళన చేపట్టిన ఘటన భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని యాదవకాలనీలో శనివారం చోటు చేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. గణపురం మండలం అప్పయ్యపల్లి గ్రామానికి చెందిన ఎలుకేటి రవి-లక్ష్మి దంపతుల కుమార్తె రమకు 2021లో భూపాలపల్లి పట్టణంలోని యాదవకాలనీకి చెందిన ఆరేపల్లి శ్రీనివాస్‌తో వివాహం జరిగింది. కొద్ది రోజులు వీరి కాపురం సాఫీగా సాగింది. ఆ తర్వాత మనస్పర్థలు ఏర్పడ్డాయి.

ఈ క్రమంలో తనకు విడాకులు కావాలని శ్రీనివాస్ కోర్టును ఆశ్రయించాడు. అయితే.. వాయిదాలకు అతడు హాజరు కాకపోవడంతో ఆ కేసును కోర్టు కొట్టేసింది. దీంతో ఇక తనను కాపురానికి తీసుకెళ్లాలని భర్తను రమ కోరగా అతడు నిరాకరించాడు. దీంతో భర్త శ్రీనివాస్ ఇంటి వద్దకు తన కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లిన రమ అక్కడే బైఠాయించి ఆందోళన చేపట్టింది. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకున్నారు. ఏదైనా సమస్య ఉంటే తమకు ఫిర్యాదు చేయాలని సూచించారు. దీంతో తనకు న్యాయం చేయాలని ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది.



కుటుంబ సభ్యులతో కలిసి భర్త ఇంటి ఎదుట బైఠాయించిన మహిళ



వరుణ్‌ను అభినందిస్తున్న హెచ్ఎం సుమాదేవి

జాతీయ స్థాయి పోటీలకు వరుణ్ ఎంపిక

హసన్‌పర్తి, అక్టోబరు 4 (ఆం ధ్రజ్యోతి): మండల కేంద్రంలోని పీఎంశ్రీ జడ్పీఎస్ఎస్ బాలికల పాఠశాలకు చెందిన విద్యార్థి పి.వరుణ్ జాతీయ స్థాయి టోర్నమెంట్స్‌కు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు సుమాదేవి తెలిపారు. శనివారం పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో వరుణ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి అభినందించి మాట్లాడారు. సెప్టెంబరు 25, 26, 27 తేదీల్లో మహబూబాబాద్‌లో జరిగిన 69వ ఎస్‌జీఎఫ్ ఉష రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ కం సెలక్షన్స్‌లో అత్యంత ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 28 నుంచి నవంబరు 1వ తేదీ వరకు శ్రీనగర్ జమ్మూకశ్మీర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం హర్షణీయమన్నారు. అనంతరం పీఈటీ పార్థ సారథితో పాటు పలువురు వరుణ్‌ను అభినందించారు.

హనుమకొండ వాసికి అంతర్జాతీయ అవార్డు



అవార్డు అందుకుంటున్న షేక్ వలీ మక్సూద్

బాలసముద్రం, అక్టోబరు 4 (ఆంధ్రజ్యో తి): హనుమకొండ జిల్లా వాసికి అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం దక్కింది. హరియాణాలో నిర్వహించిన నీపా అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ సిల్వర్ జూబ్లీ ఉత్సవాల సందర్భంగా హనుమకొండకు చెందిన షేక్ వలీ మక్సూద్ వరల్డ్ రికార్డ్ ఆఫ్ ఎక్సలెన్సీ అవార్డును అందుకున్నారు. హరియాణా అసెంబ్లీ స్పీకర్ హరివిందర్ కల్యాణ్ చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకున్నారు. నీపా స్వచ్ఛంద సంస్థ ద్వారా రక్తదాన శిబిరాలు, ప్రకృతి పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛ భారత్, జాతీయ సమైక్యత, మత సామరస్యం తదితర సామాజిక సేవలను అందించినందుకు షేక్ వలీ మక్సూద్‌కు అవార్డును ప్రదానం చేశారు. తనకు అవార్డు రావడానికి కృషి చేసిన నీపా స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు కన్నె యాదరాజుకు షేక్ వలీ మక్సూద్ కృతజ్ఞతలు తెలిపారు.

వరంగల్ ప్రయాణికులకు పార్కింగ్ కల్పించాలి

ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి

హనుమకొండ టౌన్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ ఉప్పల్ నుంచి వరంగల్ వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన బస్సుల పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ సంస్థ ఎం.డి. వైనాగిరెడ్డి అధికారులకు సూచించారు. ఈ మేరకు శనివారం ఉప్పల్ క్రాస్‌రోడ్డు వద్ద బస్సుల పార్కింగ్ స్థలాన్ని వరంగల్ ఆర్ఎం డి.విజయభానుతో కలిసి నాగిరెడ్డి పరిశీలించారు. ఉప్పల్ క్రాస్ రోడ్డు వద్ద ఆర్టీసీ బస్సుల పార్కింగ్ స్థలాలను, ప్రయాణికులకు తీసుకోవాల్సిన ఏర్పాట్లపై అధికారులకు ఆర్టీసీ ఎం.డి. పలు సూచనలు చేసినట్లు వరంగల్ ఆర్ఎం డి.విజయభాను తెలిపారు. ప్రయాణికులు కూర్చోవడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్లు ఆర్ఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మునిశేఖర్, ఇంజనీరింగ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకన్న, చీఫ్ మార్కెటింగ్ మేనేజర్ శ్రీధర్ పాల్గొన్నారు.



ఉప్పల్ క్రాస్ రోడ్డు వద్ద ప్రయాణికుల పార్కింగ్ స్థలం పరిశీలిస్తున్న ఆర్టీసీ ఎండి నాగిరెడ్డి, వరంగల్ ఆర్ఎం విజయభాను

అరిష్టం జరగవద్దనే జంతుబలి చేశాం

● ఆ ఘటనతో సీఐకి ఎలాంటి సంబంధం లేదు ● నర్సంపేట గ్రామ పెద్దల వెల్లడి



నర్సంపేట ఏసీపీ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న కుల సంఘాల నాయకులు

నర్సంపేట, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి) : నర్సంపేట పట్టణానికి అరిష్టం జరుగొద్దన్న ఉద్దేశంతో అన్ని కుల సంఘాల పెద్దలు బంతుబలి కార్యక్రమం నిర్వహించామని, ఈ ఘటనతో ఇన్‌స్పెక్టర్ రఘుపతిరెడ్డికి ఎలాంటి సంబంధం లేదని వివిధ సంఘాలకు చెందిన నల్ల మనోహర్‌రెడ్డి, ఎర్ర యాకూబ్‌రెడ్డి, ఎర్ర జగన్‌మోహన్‌రెడ్డి, పాలాయి రవి, పూజారి చిలువేరు కొమ్మాలు అన్నారు. ఈ మేరకు శనివారం పట్టణంలోని ఏసీపీ కార్యాలయంలో కార్యాలయ ఉద్యోగికి, రెవెన్యూ డివిజనల్ కార్యాలయ ఉద్యోగికి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలో దసరా పండుగ వేడుకలు చేసే స్థలంలో వారం రోజుల కిందట గడి మైసమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన చేశామన్నారు. గడి మైసమ్మ తిరుగువారం వేడుకతో పాటు దసరా పండగ, గాంధీ జయంతి కలిసి వచ్చాయన్నారు. దసరాతో పాటు గాంధీజయంతి ఒకే రోజు రావడం వల్ల జంతుబలి చేయవద్దని సీఐ చెప్పారని, అయితే స్థానిక కుల సంఘాల పెద్దలు పూర్వం నుంచి ఆనవాయితీగా వస్తున్న ఆచారం, గ్రామ శ్రేయస్సు కోసం గడి మైసమ్మ విగ్రహం తిరుగువారం వేడుక జరుగనున్నందున పట్టణానికి అరిష్టం జరగకూడదన్న ఉద్దేశంతో జంతుబలి ఇచ్చామని వారు వివరించారు. ఈ ఘటనలో సీఐకి ఎలాంటి సంబంధం లేదన్నారు. కార్యక్రమంలో వివిధ కుల సంఘాల నాయకులు బండి రమేశ్, దవడోవ రథన్‌కుమార్, బండి ప్రవీణ్, మేరుగు లక్ష్మణ్‌బాబు, కూనలమల్ల పృధ్వీరాజ్, పొదిల రాంచందర్, కొయ్యడి రాజేశ్, గూడూరు సందీప్, గద్ద శ్రీనివాస్, ఎల్లయ్య పాల్గొన్నారు.

చౌటకుంటలో పడి యువకుడి మృతి

పెద్దవంగర, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామ శివారులో ప్రమాదవశాత్తు చౌటకుంటలో పడి యువకుడు మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. స్థానికుల, బాధిత కుటుంబ సభ్యులు వివరాల ప్రకారం.. పోచారం గ్రామ శివారు భద్రుతండాకు చెందిన బానోతు మల్సూర్ (25) మతిస్థిమితం లేక భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత 5 సంవత్సరాల కిందట ప్రమాదవశాత్తు 11 కేవీ విద్యుత్ వైర్లు బానోతు మల్సూర్ చేతులకు తాగలడంతో రెండు చేతులు కాలిపోవడంతో మతిస్థిమితం కోల్పోయాడు. శుక్రవారం సాయంత్రం మలమూత్ర విసర్జన కోసం చౌటకుంట వైపు వెళ్లిన క్రమంలో ప్రమాదవశాత్తు కుంటలో పడి మునిగిపోయాడు. శనివారం బానోతు మల్సూర్ మృతదేహం లభ్యమైంది. దీనిపై పోలీసులను వివరణ కోరగా ఘటనకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదు అందలేదన్నారు.

నేడు ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ

హనుమకొండ కల్చరల్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): ఆర్ఎస్ఎస్ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని వరంగల్ మహానగర్‌లోని కాజీపేట, భవాని నగర్, విశ్వవిద్యాలయ నగర్, హసన్‌పర్తి నగర్, హనుమకొండ నగర్, కాశిబుగ్గ నగర్, ఖిలానగర్, వరంగల్ నగరాలలో ఆదివారం ఉదయం రూట్ మార్చ్ (పథ సంచలన్) నిర్వహిస్తున్నట్లు ఆర్ఎస్ఎస్ మహానగర సంఘ చాలకుడు డాక్టర్ బందెల మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథ సంచలన్‌లో వేలాది మంది స్వయం సేవకులు పూర్తి గణవేశ (యూనిఫామ్)తో పాల్గొంటారన్నారు. ఈ రూట్‌మార్చ్‌లో ముందు వాహనంపై భరతమాత, డాక్టర్ జీ, గురూజీ చిత్రపటాలతోపాటు భగవద్ ధ్వజం అలంకరింపబడి ఉంటుందన్నారు. మధ్యలో ఘోష్ వాదకులు ఆనక్, వంశీ, పణవ, త్రిభుజ, జల్లరి, శంఖ, శృంగ వాయిద్యాలు వాయిస్తూ రూట్ మార్చ్‌లో పాల్గొంటారు. హిందూ సమాజంలో జాగృతిని కలిగిస్తూ స్ఫూర్తి ని నింపడానికి శతజయంతి సందర్భంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ దేశ వ్యాప్తంగా ఈ రూట్‌మార్చ్‌లను నిర్వహిస్తుందని ఆయన తెలిపారు.

బాధితురాలికి బ్యాగు అప్పగింత

కురవి, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): ఆటోలో ఓ ప్రయాణికురాలు బ్యాగును పోగొట్టుకోగా, కురవి పోలీసులు తిరిగి అందించిన ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్సై గండ్రాతి సతీష్ తెలిపిన వివరాల ప్రకారం. వరంగల్ శివనగర్‌కు చెందిన సహానబేగం రైలులో వచ్చి మహబూబాబాద్‌లో దిగింది. కురవి అడ్డా వద్ద ఆటోలో ఎక్కి బేతోలులో దిగింది. తన సోదరుడి ఇంటికి వెళ్లాక ఆటోలో బ్యాగు మరిచిపోయిన విషయాన్ని గమనించి తక్షణమే కురవి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసింది. ఎస్సై మరిచిపోయిన బ్యాగులో ఉన్న ఫోన్ లోకేషన్ ఆధారంగా ఆటోను గుర్తించిన పోలీసులు చింతపల్లి-ధర్మారం మధ్య ఆటోను పట్టుకుని బ్యాగును స్వాధీనం చేసుకుని చూడగా, అందులో తులం బంగారంతో పాటు రెండు సెల్‌ఫోన్‌లు ఉండడంతో బాధితురాలికి బ్యాగును అప్పగించారు. వేగంగా స్పందించి బాధితురాలుకు బ్యాగును అందించిన కురవి పోలీసులను పలువురు అభినందించారు.

రెక్కల విహారి.. పనిలో నేర్పరి..



- రోజురోజుకూ పెరుగుతున్న డ్రోన్ల వినియోగం
- ఎరువుల పిచికారీలో రైతులకు అండ..
- వేడుక ఏదైనా చిత్రీకరణలో మేటి
- క్రమంగా అన్ని రంగాలకు విస్తరణ

మామునూరు, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి) : అన్నీ తానై.. అన్నింటా తానై.. అన్నట్టుగా డ్రోన్ యంత్రాలు ప్రతీ పనిని సులువుగా చేసిపెడుతున్నాయి. అసాధ్యం అనుకున్న పనులను సుసాధ్యం చేస్తున్నాయి. ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపుతున్నాయి. డ్రోన్ల వినియోగం రోజురోజుకూ పెరుగుతోంది. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. పంటల పర్యవేక్షణ, ఎరువులు, పురుగుమందుల పిచికారీ వంటి పనులన్నీ తక్కువ సమయంలో స్వల్ప ఖర్చుతో చేసి పెడుతున్నాయి. కూలీల కొరతకు పరిష్కరం చూపుతున్నాయి. అదేవిధంగా ఫొటోగ్రఫీ, సినిమా, సరుకు రవాణా, మైనింగ్, నిర్మాణ రంగం, జియోమ్యాపింగ్, రక్షణ, మౌలిక సదుపాయాల తనిఖీ వంటి అనేక రంగాలలో డ్రోన్ల వాడకం పెరిగిపోయింది. ప్రభుత్వం కుడా డ్రోన్ టెక్నాలజీని ప్రోత్సహిస్తోంది.

ప్రత్యేక డ్రోన్లు..

డ్రోన్ల అవసరాన్ని బట్టి రెక్కలు, సామర్థ్యం, రేంజ్, పవ ర్ సోర్స్ పరికరాలు ఒక్కో సైజులో ఉంటాయి. అరచేతిలో పట్టేం త దాదాపు 50 సెంటీమీటర్లనుంచి 2 మీటర్ల మధ్య ఉం డే చిన్న డ్రోన్లకు రెక్కలు ఫిక్స్‌డ్‌గా ఉంటాయి. వీటిని ఫొటో గ్రఫీ కి వినియోగిస్తారు. 2 మీటర్ల కంటే ఎక్కువ సైజు డ్రోన్లను పారిశ్రామిక అవసరాలకు, వ్యవసాయ రంగాలలో మందుల పిచికారీకి వినియోగిస్తున్నారు. వీటి ధర రూ.20 వేల నుంచి మొదలుకొని రూ.2 లక్షల వరకు ఉన్నాయి.

పెళ్లిళ్ల నుంచి..

సినిమా సన్నివేశాలు, పెళ్లిళ్ల నుంచి రాజకీయ పార్టీ సభలు సమావేశాల చిత్రీకరణకు డ్రోన్లను ఉపయోగిస్తున్నారు. వినియోగదారులకు ఇవి విజువల్స్ ఎక్స్‌పీరియన్స్‌ను అందిస్తున్నాయి. ప్రీ వెడ్డింగ్ షూట్‌లు, బర్త్‌డే పార్టీలకు వీటిని



ఉపయోగించడం సాధారణమైపోయింది. ఒకప్పుడు నేలమీద, పెద్ద పెద్ద స్టాండ్‌లపై దృశ్యాలను కెమెరాలో బంధించే వారు. ఇందులో అనేక ప్రమాదాలు జరిగేవి. డ్రోన్ కెమెరా వచ్చాక ఈ సమస్యలు తగ్గాయి. ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ విభాగాల్లో డ్రోన్లు అద్భుతాలు సృష్టిస్తున్నాయి. డ్రోన్లకు కృత్రిమ మేధతోడైతే మన కళ్లముందు మరెన్నో అద్భుతాలను వీక్షించే అవకాశం లేకపోలేదు.

డ్రోన్లతో వ్యవసాయం

పంటపొలాల్లో క్రిమిసంహారక మందుల పిచికారీకి ఎవరూ ముందుకురావడం లేదు. దీంతో రైతులు డ్రోన్ టెక్నాలజీని ఆశ్రయిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సామూహికంగా డ్రోన్లను కొనుగోలు చేస్తున్నారు. దీంతో రైతులకు పని భారంతో పాటు సమయం, ఖర్చు రెండూ కలిసివస్తున్నాయి. పైగా ఆరోగ్యాన్ని కాపాడుకోగలుగుతున్నారు.

ఆపదలో ఆదుకుంటాయి..

అడవుల్లో అగ్ని ప్రమాదాలు, నదుల్లో ప్రమాద పరిస్థితులను పర్యవేక్షించడానికి, ఎత్తైన భవనాల్లో ప్రమాదం సంభవించినప్పుడు బాధితులను ఆదుకోవడానికి, వారికి ఆహార పదార్థాలు, మందులు అందించడానికి ఎంతో ఉపయోగపడుతున్నాయి. అభివృద్ధి పనుల పర్యవేక్షణతో పాటు మారుమూల ప్రాంతాల్లో వరద బాధితులకు ఆహారం అందించేందుకు సైతం వీటిని వినియోగిస్తున్నారు. ఆపద సమయంలో సుదూర గ్రామీణ ప్రాంతాలకు వాక్సీన్, మందులను వీటి ద్వారా సరఫరా చేస్తున్నారు. వర్ష ప్రభావం వల్ల పంట నష్టాన్ని అంచనా వేసేందుకు ఇలా ఒకటేమిటి ప్రతీచోటా, అన్ని రంగాల్లో డ్రోన్ల వినియోగం పెరిగిపోయింది. నేడు మనిషి జీవితంలో డ్రోన్లు ఒక భాగమైపోయాయంటే అతిశయోక్తి కాదు.

కెనాల్‌లో కొండచిలువ

దూడ, గొర్రెను బంధించిన వైనం



దంతాలపల్లి, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి) : మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి, మండల కేంద్రంలో ఓ కొండచిలువ భయభ్రాంతులకు గురిచేసింది. స్థానిక బాలాజీ ఫంక్షన్ హాల్ శివారు దంతాలపల్లి-సూర్యాపేట ఆర్ అండ్ బీ రోడ్డు సమీపంలో డీబీఎం 60 కెనాల్‌లో కొండ చిలువ కనిపించింది. దూడతో పాటు గొర్రెపోతును చుట్టుకొని కొండ చిలువ మింగేస్తూ కనిపించడంతో స్థానికులు భయాందోళన చెందారు. ఈ దృశ్యం సోషల్ మీడియాలో వైరల్ ఐనప్పటికీ సంబంధిత అధికారులు స్పందించలేదు. ఎవరు కూడా ఎస్సారెస్పీ కెనాల్‌లో ఈతకు, ఇతర పనులకు వెళ్లొద్దని స్థానికులు పేర్కొంటున్నారు.

ఎరక్కపోయి దూరి.. ఇరుక్కొని..

బీరు బాటిల్‌లో తలదూర్చిన పాము



బీరు బాటిల్‌లో తలదూర్చిన పాము

వర్ధన్నపేట రూరల్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రామోజీ కుమ్మరిగూడెం తండాలోని ఎస్సారెస్పీ కాలువపై ఓ పాము తాగి పడేసిన బీరుబాటిల్ (టిన్ బీర్)లో తలదూర్చింది. బయటకు వచ్చేందుకు ప్రయత్నించినా రాకపోవడంతో చాలా సేపు తల్లడిల్లింది. అలాగే ముందుకు వెనక్కి వస్తూ తీవ్ర ఇబ్బందులకు గురైంది. శనివారం సాయంత్రం అటుగా గీత కార్మికుడు బండారి కుమారస్వామి వెళ్తుండగా ఈ ఘటన చూసి తన ఫోన్‌లో బంధించాడు. పామును బాటిల్‌లో నుంచి తీసేందుకు ప్రయత్నించినా, జేరుగొడ్డు పాము తోకతో కొడుతుందని భయపడి సాహసం చేయలేదన్నాడు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ఉప్పరపెల్లి క్రాస్ రోడ్డు వద్ద ఘటన



ప్రమాదానికి కారణమైన కార్లు

వర్ధన్నపేట రూరల్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని ఉప్పరపెల్లి క్రాస్ రోడ్డు వద్ద వరంగల్–ఖమ్మం జాతీయ రహదారిపై శనివారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. వర్ధన్నపేటకు చెందిన మచ్చ రాకేశ్ అనే యువకుడు తన కారులో వరంగల్‌కు వెళ్తున్నాడు. అప్పటికే తన ముందు మరో కారు ప్రయాణిస్తోంది. దానిని ఓవర్‌టేక్ చేసి వెళ్లేందుకు రాకేశ్ ప్రయత్నిస్తున్న తరుణంలో తన ముందు కారు ఒక్కసారిగా ఉప్పరపెల్లి గ్రామం వెళ్లేందుకు కారును మళ్లించాడు. దీంతో రాకేశ్ కారు ఢీకొని వాహనాలు ఒక్కసారిగా చుట్టూ చక్కర్లు కొడుతూ తిరిగాయి. అప్పటికే ఉప్పరపెల్లి గ్రామానికి చెందిన జిల్లా హైమ (38) వర్ధన్నపేటకు వెళ్లేందుకు రోడ్డు పక్కన ఆటో కోసం నిల్చుని ఉంది. కార్లు రెండు ఢీకొని వేగంగా పక్కకు రావడంతో రాకేశ్ నడుపుతున్న కారు హైమకు తగిలింది. ఎగిరి దూరంగా పడిన హైమ తలకు తీవ్రగాయమైంది. స్థానికులు వెంటనే వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా, మార్గం మధ్యలో మృతి చెందింది. ఆమె కుమార్తె జిల్లా శ్రీలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి, బంధువులకు అప్పగించారు.



మృతి చెందిన జిల్లా హైమ (ఫైల్)

తలకొరివి పెట్టిన కూతురు..

రోడ్డు ప్రమాద ఘటనలో మృతి చెందిన జిల్లా హైమ గ్రామ పంచాయతీలో స్వీపర్‌గా పనిచేస్తోంది. భర్త శ్రీనివాస్ కొన్ని సంవత్సరాల కిందట మృతి చెందాడు. ఒక్కగానొక్క కూతురు శ్రీలతను చూసుకుని ఉంటోంది. శ్రీలతకు వివాహం కాగా, కుటుంబ సమస్యలతో తల్లి వద్దే ఉంది. తల్లి మరణంతో శ్రీలత మనోవేదనకు గురవుతోంది. తల్లికి తలకొరివి పెట్టి అంత్యక్రియలు సైతం చేయడంతో స్థానికులు కన్నీటి పర్యంతమయ్యారు.

పత్తి రైతుకు గడ్డుకాలం

(5వ పేజీ తరువాయి)

2025-26లో 36,47,617.85క్వింటాళ్ల పత్తిని సీసీఐ కొనుగోలు చేసింది. గత ఏడాది క్వింటాల్ పత్తికి రూ.7,521లు ఉండగా, ఈ సీజన్‌లో క్వింటాల్ పత్తికి కేంద్ర ప్రభుత్వం రూ.8,110లను ప్రకటించింది. దీంతో రైతులు సీసీఐ కొనుగోళ్ల కోసం ఎదురుచూస్తున్నారు. అయితే జిన్నింగ్ మిల్లుల యాజమానులు, సీసీఐ మధ్య ఏర్పడిన విభేదాలు పత్తి కొనుగోళ్లపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. మద్దతు ధరతో కొనుగోలు చేసిన పత్తి నుంచి గింజలు తీసి, బేళ్లుగా మార్చి సరఫరా చేయడానికి సీసీఐ టెండర్లు ఆహ్వానించింది. గత ఆగస్టు 31వ తేదీ వరకు గడువు ఇచ్చినా ఎవరూ ముందుకు రాలేదు. రెండోసారి సెప్టెంబరు 28వ తేదీ వరకు టెండర్లకు గడువు ఇచ్చినప్పటికీ జిన్నింగ్, ప్రెస్సింగ్ టెండర్లకు కాటన్, జిన్నింగ్ మిల్లుల యాజమానులు దూరంగా ఉంటున్నారు. మార్క్‌ఫెడ్ మినహా ప్రైవేటు వ్యాపారులు టెండర్లు వేయకపోవటంతో సీసీఐ కొనుగోళ్ల ప్రశ్నార్థకంగా మారాయి. అక్టోబరు 1వ తేదీ నుంచే సీసీఐ పత్తి కొనుగోలు చేస్తుందని ప్రచారం జరిగింది.

ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి 4,11,923 మెట్రిక్ టన్నుల పత్తి వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే సీసీఐ నింబంధనలు కఠినంగా ఉండటంతో తమ మిల్లులను సీసీఐకి అద్దెకు ఇవ్వొద్దని నిర్ణయించింది. ప్రధానంగా వంద కిలోల పత్తిలో ఏ నెల ఎంత దూది ఇవ్వాలనే నింబంధన ఉండేది. అయితే దీనిని గతంలో ఉన్న నెలవారి లెక్కలను కొత్త నిబంధనల ప్రకారం 15రోజులకోసారి ఇవ్వాలని పెట్టారు. అలాగే బేలు తయారు చేసే సమయంలో గతంలో లోటు (షార్టేజ్) 3.15శాతం నుంచి 1.90 శాతం ఉండగా, దాన్ని కొత్త నిబంధనలో 1.25శాతం నుంచి 0.75శాతానికి తగ్గించారు. మిల్లుల ఎల్-1, ఎల్-2 విధానాన్ని గతంలో రద్దు చేయగా, ఈసారి ప్రవేశపెడుతున్నారు. వీటితోపాటు నిబంధనలు, బేళ్ల ధర, జిన్నింగ్‌లో సౌకర్యాలు తదితర వాటిపై చర్చించాకు టెండర్లు పిలువాలని మిల్లుల యాజమానులు పేర్కొంటున్నారు. సీసీఐ నిబంధనలు బూచితో జిన్నింగ్ మిల్లుల యాజమానులు పేచీకి దిగుతుండటంతో పత్తి కొనుగోళ్లపై తీవ్ర ప్రభావం చూపుతుంది.

కొనుగోళ్లపై తీవ్ర ప్రభావం

ఈ ఏడాది వర్షాలు మే మూడో వారంలోనే పడటంతో రైతులు ముందస్తుగా పత్తి సాగు చేశారు. రోహిణి కార్తెలో రోళ్ల పగిలే ఎండలు ఉంటాయంటారు. కానీ, ఏడాది రోహిణి కార్తెలో వర్షాలు కురియటంతో రైతు ముందస్తుగానే పత్తి విత్తనాలు విత్తారు. ఆ తరువాత ఎండలకు పత్తి మొలకలను కాపాడుకునేందుకు నానా తంటాలు పడ్డారు. యూరియా కొరతతో పాటు వాన ముసుర్లు పంటలను దెబ్బతీశాయి. వేరు తెగుళ్లతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మొత్తానికి తొలి పత్తి గత సెప్టెంబరు మూడో వారంలోనే చేతికి వచ్చింది. కానీ, కష్టాల పంటకు గిట్టుబాటు ధర వెక్కిరిస్తుండటంతో రైతులు ఆవేదన చెందుతున్నారు.

అక్టోబరు 1వ తేదీ నుంచే సీసీఐ పత్తి కొనుగోళ్లు చేస్తుందని ప్రచారం జరిగింది. అయితే జిన్నింగ్ మిల్లులు, సీసీఐ మధ్య ఏర్పడిన విభేదాలు రైతులు శాపంగా మారుతోంది. దీంతో చేతికి వస్తున్న పంటను నిల్వ చేసే పరిస్థితి లేదు. వరుసగా కురుస్తున్న వర్షాలకు పంటను ఇంట్లో, చేల్లలో నిల్వ చేయలేని పరిస్థితి. అంతేకాకుండా ముసురుతో పత్తిలో తేమ శాతం తగ్గటం లేదు. ఆర పెట్టేందుకు వాతవారణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవటంతో పాటు సీసీఐ కొనుగోళ్ల ప్రారంభించకపోవటంతో గత్యంతరం లేక రైతులు దళారులను ఆశ్రయిస్తున్నారు. దీంతో తక్కువ ధరకు పత్తిని దళారుల చేతిలో పెట్టాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు. కేంద్ర ప్రభుత్వం పత్తికి క్వింటాల్‌కు రూ.8,110ల మద్దతు ధరను ప్రకటించింది.

అయితే నిమ్ము, తేమ, తాలు, బెండ్లు తదితర కారణాలను చూపిస్తు క్వింటాల్ పత్తికి రూ.3వేల నుంచి గరిష్టంగా రూ.7వేల వరకే కొనుగోలు చేస్తున్నారు. ఇప్పుడిప్పుడే పత్తిచేతికి వస్తుండటంతో రైతులు మార్కెట్‌కు తీసుకెళ్లిన దళారులదే రాజ్యం కావటంతో అడిగిన ధరకు పత్తిని విక్రయించాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు. మరోవైపు సీసీఐ, జిన్నింగ్ మిల్లుల యాజమానుల మధ్య ఎలాంటి చర్చలు జరగకపోవటంతో సమస్య పరిష్కారం అయ్యేదెప్పుడో.. సీసీఐ కొనుగోలు చేసేది ఎప్పుడో.. అని రైతులు ఆందోళన చెందుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకుని, సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

మెప్మా రుణాలపై బ్యాంకర్లు కొత్త మెలిక

- రుణం తీసుకునే ప్రతీ మహిళకు ఉద్యమ్ ఆధార్ తప్పనిసరి
- కార్డు పొందడంలో ఇబ్బందులు పడుతున్న సభ్యులు
- పాన్, ఆధార్‌తో కచ్చితంగా అనుసంధానమై ఉండాలన్న నిబంధన
- ఉమ్మడి జిల్లాలో 4.5 లక్షల మంది సభ్యులు
- రూ.1233 కోట్ల మేరకు రుణ వితరణ ప్రతిపాదన

హనుమకొండ, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) పరిధిలోని స్వయం సహాయక సంఘాలకు (ఎస్‌హెచ్‌జీ) లింకేజీ విషయంలో బ్యాంకర్లు కొత్త మెలిక పెట్టారు. రుణం తీసుకునే ప్రతీ మహిళ ఉద్యమ్ ఆధార్ తప్పనిసరిగా కలిగి ఉండాలని చెప్పడంతో వారంతా అయోమయానికి గురవుతున్నారు. ఇప్పటికిప్పుడు ఈ ప్రక్రియ అందరు పూర్తి చేయాలంటే సాధ్యమేనా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. సాధారణంగా చిన్నతరహా పరిశ్రమలు స్థాపించేవారు తమ వ్యాపార కార్యకలాపాలను ప్రారంభించేందుకు ఉద్యమ్ ఆధార్‌ను తప్పనిసరిగా తీసుకోవలసి ఉంటుందని బ్యాంకర్లు చెబుతున్నారు. అయితే దీన్ని ప్రభుత్వ రుణంతో స్వయం ఉపాధి పొందే సంఘాలకు కూడా వర్తింపజేయడంతోనే చిక్కొచ్చి పడింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వేల సంఖ్యలో ఉన్న ఎస్‌హెచ్‌జీ సభ్యులు ఉద్యమ్ ఆధార్ కార్డు తీసుకోవడం ఇబ్బందిగా మారింది. సంఘం తరఫున కనిష్ఠంగా రూ.లక్ష నుంచి అత్యధికంగా రూ.20 లక్షల వరకు రుణం తీసుకునే వారందరూ ఉద్యమ్ ఆధార్ ధ్రువపత్రం తీసుకోవాలన్న నిబంధన విధించడంతో వారంతా అయోమయంలో పడ్డారు.

ఉద్యమ్ ఆధార్ అంటే ?


ఇది మన దేశంలోని సూక్ష్మ, చిన్న తరహా, మధ్య తరహా పరిశ్రమల కోసం ఉద్దేశించిన ఒక ఉచిత, కాగిత రహిత ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ. ఈ రిజిస్ట్రేషన్ అనంతరం ఒక ప్రత్యేకమైన పన్నెండు అంకెల సంఖ్య లభిస్తుంది. ఈ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ పొందడం ద్వారా వ్యాపారాలకు సంబంధించి తక్కువ వడ్డీకి రుణాలు, ప్రభుత్వ పథకాలు, ఇతర ప్రయోజనాలు అందుతాయి. 2020లో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఈ విధానాన్ని ప్రవేశపెట్టింది.

ఇబ్బందేమిటంటే ?

ఉద్యమ్ ఆధార్ తీసుకోవాలంటే పాన్‌కార్డుతో పాటు ఆధార్ కార్డు కూడా కలిగి ఉండాలి. పాన్, ఆధార్‌తో కచ్చితంగా అనుసంధానమై ఉండాలి. రుణం తీసుకునేవారు ఏదో ఒక వ్యాపారం నడుపుతున్నట్టుగా ట్రేడ్ లైసెన్సు లాంటి డాక్యుమెంట్లను తీసుకోవాలి. ఇవన్నీ ఉంటేనే ఉద్యమ్ ఆధార్ పత్రాన్ని తీసుకునేందుకు అవకాశముంటుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో చాలామంది ఎస్‌హెచ్‌జీ సభ్యులకు పాన్ కార్డు ఉన్నప్పటికీ ఆధార్‌తో అనుసంధానం కాలేదు. ఇప్పటికిప్పుడు చేయించుకోవాలన్నా సుమారు 20 రోజులు పడుతుంది. రూ.1500 వరకు ఖర్చు చేయాల్సి వస్తుంది. పాన్, ఆధార్ కార్డుల్లో పేర్లలో ఏ చిన్న తప్పు ఉన్నా మరిన్ని ఇబ్బందులు తప్పవు. ఇదంతా మెప్మా సభ్యులకు భారంగా, కష్టతరంగా మారింది. దీంతో రుణాలను తీసుకునే అవకాశం లేకుండా పోతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉద్యమ్ ఆధార్ నమోదు ఇలా..

మొదట అధికారిక ప్రభుత్వ ఉద్యోగం రిజిస్ట్రేషన్ పోర్టల్ https://udyamregistration.gov.in/లోకి వెళ్లాలి. ఎంఎస్‌ఎంగా ఇంకా నమోదు చేసుకోని కొత్త వ్యవస్థాపకులు లేదా ఈఎం-2 ఉన్నవారి కోసం అనే దానిపై క్లిక్ చేయాలి. ఆధార్ కార్డులో ఉన్న విధంగా ఆధార్ నెంబర్, వ్యవస్థాపకుడి పేరును నమోదు చేయాలి. తర్వాత వాలిడేట్ అండ్ జనరేట్ ఓటీపీపై క్లిక్ చేయాలి. ధ్రువీకరించిన తర్వాత సంస్థ గురించి అవసరమైన సమాచారాన్ని నమోదు చేయాలి. బ్యాంకు ఖాతా నెంబర్, ఐఎఫ్ఎస్‌సీ కోడ్‌తో సహా సంస్థ బ్యాంకు ఖాతా వివరాలను నమోదు చేయాలి. సంస్థ ప్రధాన వ్యాపార కార్యకలాపాల వివరాలను దాని ఎన్‌ఐసీ కోడ్‌తో సహా నమోదు అందించాలి. సబ్మిట్‌పై క్లిక్ చేసే ముందు నమోదు చేసిన సమాచారం కచ్చితమైనదని, పూర్తిగా ఉందని నిర్ధారించుకోవాలి. జనరేట్ అయిన ఉద్యోగుల రిజిస్ట్రేషన్ (యూఆర్ఎన్) కోసం రిజిస్టర్డ్ ఈ-మెయిల్ చిరునామా, మొబైల్ నెంబర్‌ను తనఖీ చేయాలి. యూఆర్ఎన్‌ను ఉపయోగించి ఉద్యమ్ రిజిస్ట్రేషన్ పోర్టల్ నుంచి ఈ-సర్టిఫికెట్ లేదా ఉద్యమ్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి.



ఉద్యమ్ ఆధార్ రిజిస్ట్రేషన్ ధ్రువీకరణ పత్రం

రూ.1233 కోట్ల రుణాలు

ఉమ్మడి వరంగల్ జిల్లాలో చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేందుకు, చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు వీలుగా మెప్మా సభ్యులకు ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.1233.84 కోట్ల రుణాలు ఇవ్వాలని ప్రతిపాదించారు. ఉమ్మడి జిల్లాలో సుమారు 45,000 మెప్మా సంఘాలు ఉన్నాయి. వీటిలో బ్యాంక్ లింకేజీ ద్వారా అర్హత కలిగిన 7,500 సంఘాలకు ఈ రుణాలను అందజేస్తారు. 42 దివ్యాంగ సభ్యుల సంఘాలు రూ.1.38 కోట్లు, 60 వీధి వ్యాపార సంఘాలకు రూ.1.68కోట్ల రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించారు. నిర్దేశిత లక్ష్యాల మేరకు రుణాలు తీసుకునే ప్రతీ సభ్యురాలు ఉద్యమ్ ఆధార్ ధ్రువీకరణ పత్రాన్ని కచ్చితంగా పొంది ఉండాలి. అయితే ఉమ్మడి వరంగల్ జిల్లాలో సుమారు 4.50 లక్షల మంది సభ్యులు ఉన్నారు. వీరంతా ఉద్యమ్ ఆధార్ పత్రాలను పొందాల్సి ఉంది. ఇంత మంది ఈ పత్రాలు పొందడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

సీవోలు, ఆర్పీలు సహాయం చేస్తున్నారు..

రజిత, మెప్మా డీఎంసీ, హనుమకొండ జిల్లా

స్వయం సహాయక సంఘాల సంఘాల్లోని ప్రతీ మహిళ ఉద్యమ్ ఆధార్ కలిగి ఉండడం తప్పనిసరి చేశారు. హనుమకొండ జిల్లాలో సుమారు 5,500 సంఘాలు, 75వేల మంది ఉన్నారు. వీరిలో చాలా మంది ఇప్పటికే ఉద్యమ్ ఆధార్ ధ్రువపత్రాన్ని పొందారు. ఉద్యమ్ ఆధార్ పొందడంతో సభ్యులకు సీవోలు, ఆర్‌పీఎస్‌లు సహాయం అందిస్తున్నారు. వీరికి శిక్షణ కూడా ఇచ్చాం. కొంచెం ఇబ్బంది అయినా ఉద్యమ్ ఆధార్ పొందడం వల్ల సభ్యులకే లాభం. మెప్మా రుణాలను సులభంగా పొందవచ్చు.

ఆశావహుల్లో జంపింగ్‌లు ఎక్కువ

- తారుమారైన రిజర్వేషన్లు
- ప్రజాసేవ తక్కువ.. సంపాదనపై మక్కువ
- టికెట్ల కోసం పెద్ద సారు చుట్టూ ప్రదక్షిణ

పరకాల, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా టికెట్లు ఆశించే వారిలో ఇతర పార్టీల నుంచి అధికార పార్టీలోకి వచ్చిన వారే ఎక్కువగా ఉన్నారు. పాత వారిని పక్కన బెట్టి తమకే టికెట్ కావాలంటూ ప్రయత్నాలు సాగిస్తున్నారు. పార్టీ అభివృద్ధి కోసం పైసా ఖర్చు పెట్టకుండా, ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించని వారు తమకు ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్‌తో పాటు పరకాల మునిసిపల్ పరిధిలో రాబోయే కౌన్సిలర్ ఎన్నికలకు కూడా టికెట్లు కావాలని తిరుగుతున్నారు. గతంలో అధికారంలో ఉన్న పార్టీతో లబ్ధి పొందిన వారు సైతం నేడు అధికారంలో ఉన్న పార్టీలో చేరి ఎంతో కొంత సంపాదించుకోవాలనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఏళ్ల తరబడి పార్టీని పట్టుకొని పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసి ఎన్నో సాధకబాధకాలకు ఓర్చిన వారు ప్రస్తుతం పక్కకు జరుగుతున్నారు. తమకు అనుకున్న న్యాయం జరగడం లేదని ఆలోచన చేసి ఎవరికి టికెట్ ఇవ్వాలి.. ఇవ్వకూడదో తప్పనిసరిగా అధిష్ఠానం ఆలోచించాలని పాత క్యాడర్‌కు చెందిన నాయకులు కోరుతున్నారు.



టికెట్ల కోసం పెద్ద సారు చుట్టూ ప్రదక్షిణ

తమకే టికెట్ కేటాయించాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి చుట్టూ ఆశావహులు ప్రదక్షిణలు చేస్తున్నారు. కొన్ని గ్రామాల నాయకుల పేర్లను సర్పంచ్, ఎంపీటీసీ అభ్యర్థులుగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఏ కార్యక్రమానికి విచ్చేసినా రోజుల తరబడి తమ పనులు వదులుకొని ఎమ్మెల్యే నిర్వహించే కార్యక్రమాల్లో ఆశావహులు పాల్గొంటున్నారు. ఎమ్మెల్యే కంటికి కనిపిస్తూ రోజంతా కార్యక్రమాల్లోనే కొనసాగుతున్నారు. టికెట్ ఎవరికి వస్తుందోనని ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది. మరికొంత మంది ఇప్పటికే ఎంత ఖర్చు అవుతుంది? ఎన్ని ఓట్లు ఉన్నాయి? మన వారు ఎందరు? ఇతర పార్టీల ఓటర్లు ఎందరు? అని లెక్కలు వేసుకుంటున్నారు. దీంతో ప్రతిరోజూ కూడళ్ల వద్ద ఎన్నికలపైనే ముచ్చట్లు కొనసాగుతున్నాయి. గ్రామంలో సరైన నాయకులు ఎవరున్నారు ? ఎవరు గెలుస్తారు ? ఎవరికి టికెట్ వచ్చే అవకాశం ఉందనే చర్చ జోరుగా సాగుతోంది. ఏది ఏమైనా ఎన్నికల నిర్వహణపై గ్రామాల్లో ఉత్కంఠ నెలకొంది.

పరకాల మండలంలో రిజర్వేషన్లు ..

ప్రస్తుతం పరకాల మండల స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి.. లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ బీసీ మహిళ, ఎంపీటీసీ జనరల్ మహిళ, వెంకటాపురం సర్పంచ్ జనరల్, హైబోత్‌పల్లి సర్పంచ్ జనరల్ మహిళ, నాగారం సర్పంచ్ బీసీ జనరల్, ఎంపీటీసీ బీసీ జనరల్, మల్లక్కపేట సర్పంచ్ ఎస్సీ మహిళ, ఎంపీటీసీ ఎస్సీ జనరల్, పైడిపల్లి సర్పంచ్ ఎస్సీ జనరల్, వెల్లంపల్లి సర్పంచ్ ఎస్సీ జనరల్, ఎంపీటీసీ జనరల్, పోచారం బీసీ జనరల్, ఎంపీటీసీ బీసీ మహిళ, అలియాబాద్ సర్పంచ్ జనరల్, కామారెడ్డిపల్లి సర్పంచ్ బీసీ మహిళగా రిజర్వేషన్లు వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. గతంలో ప్రజాప్రతినిధులుగా కొనసాగిన వారు రిజర్వేషన్లు తమకు అనుకూలంగా వస్తాయని తిరిగి పదవులు తమకు ఉంటాయని ఆశించారు.

కానీ, రిజర్వేషన్లు తారుమారు కావడంతో తమ నమ్మిన బంటులను గెలిపించుకునేందుకు సిద్ధమవుతున్నారు. జడ్పీటీసీ జనరల్, ఎంపీటీసీ జనరల్‌గా కేటాయించారు.

'ఆధార్'లేని జీవితాలు

• గొత్తికోయల బతుకులు దుర్భరం • అంధకారంలో వారి పిల్లల భవిష్యత్తు • చదువులకు దూరమవుతున్న చిన్నారులు



తాడ్వాయి, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే గిరిజనుల జీవనం మెరుగుపడటం లేదు. అడవి సంపదనే నమ్ముకున్న ఆదివాసీల అభ్యున్నతి కలగానే మిగిలిపోయింది. ముఖ్యంగా గొత్తికోయ కుటుంబాల పరిస్థితి మరింత దుర్భరంగా ఉంది. వీరికి గానీ, వీరి పిల్లల భవిష్యత్తుకు భరోసా ఉండదు. ఏజెన్సీ ప్రాంతంలో గొత్తికోయ కుటుంబాలు అధికంగా ఉంటాయి. వీరికి ఆధార్ లేదు, అడ్రస్ ఉండదు. వీరి జీవితం ఎలాగోలా గడిచిపోతుండగా వీరి పిల్లల భవిష్యత్తు అంధకారంగానే మారింది.

ములుగు జిల్లాలో గిరిజన జాతికి చెందిన గొత్తికోయ కుటుంబాలు వేలల్లో ఉంటాయి. వీరి పిల్లలు 13వేల 141 మంది ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్నారు. నూతన విద్యా విధానంలో భాగంగా వీరికి ఆధార్‌కార్డు, అడ్రస్ లేకపోవడంతో శాశ్వత విద్య నమోదు సంఖ్యను ఉపాధ్యాయులు ఆన్‌లైన్‌లో నమోదు చేయలేకపోతున్నారు. దీంతో ఈ పిల్లలకు చదువులకు దూరమయ్యే పరిస్థితి నెలకొంది.

జిల్లాలో మొత్తం పాఠశాలలు 582 ఉన్నారు. వాటిలో ప్రాథమిక పాఠశాలలు 377, ప్రాథమిక ఉన్నత పాఠశాలలు 67, ఉన్నత పాఠశాలలు హెచ్ఎస్‌లు 112, హెచ్ఎస్ఎస్‌లు 26 పాఠశాలలు ఉన్నాయి. ఈ పాఠశాలల్లో 35,297 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఇందులో మారు మూల ప్రాంతాల గిరిజన విద్యా ర్థులు 13,141మంది ఉన్నారు. మొత్తం గా అపార్ నమోదు కాని విద్యా ర్థులు 11,294 మంది ఉన్నారని అధికారులు గుర్తించారు. అయితే.. ఆధార్ లేకుండా ఉన్న విద్యార్థులు 3,048 మంది ఉన్నారని విద్యా శాఖ అధికారులు తెలిపారు.

విద్యకు దూరం అవుతున్న గిరిపుత్రులు

ప్రతి ఒక్కరికీ విద్యను అందించాలనే సంకల్పంతో ప్రభుత్వాలు పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులతో విద్యను అందిస్తున్నాయి. ఈ క్రమంలో విద్యార్థులు ఆధార్ లేకుండా ఒకటో తరగతి వరకు మాత్రమే చదుకునేలా నిబంధనలు ఉన్నాయి. దీంతో ఆధార్ లేని విద్యార్థులు పైతరగతులకు చేరుకోవడం వీలుండదు. ఒకవేళా చదువుకున్నా విద్యార్హత సర్టిఫికెట్లు జారీ కావు. ఈ క్రమంలో చాలా మంది గిరిజన విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారని తెలుస్తోంది.

ఏకీకృత జిల్లా విద్యా సమాచార వ్యవస్థ (యూడీఐఎస్ఈ) అనేది దేశంలో విద్యా వ్యవస్థను మెరుగుపరచడానికి ఒక వ్యవస్థ. ఇది జిల్లా స్థాయిలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాలలు, మౌలిక సదుపాయాలు ఇతర విద్యా సంబంధిత సమాచారాన్ని సేకరించి విశ్లేషించి, పర్యవేక్షిస్తుంది. భారతదేశం అంతటా పాఠశాలల డేటాను సేకరించే వ్యవస్థ పిల్లలు ఎంత మంది బడికి వెళ్తున్నారని, వారు ఏ విద్యను పొందుతున్నారనే విషయాలను తెలుసుకోవడానికి ఉపయోగపడుతుంది. విద్యారంగంలో ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి యూడీఐఎస్ఈ (యుడైస్) సహాయప డు తుంది. జిల్లాలోని అన్ని పాఠశాలల నుంచి విద్యార్థులు, ఉపా. ధ్యాయులు, పాఠశాల మౌలిక సదుపాయాలకు సంబం. ధించిన డేటాను సేకరించి సమాచారాన్ని విశ్లేషించడం చేస్తుంది. విద్యార్థుల నమోదు, పాఠశాల పనితీరు, ఉపాధ్యాయుల లభ్యత వంటి అనేక అంశాలపై అవగాహన కల్పిస్తుంది. అంతేకాకుండా విద్యా వ్యవస్థపై ప్రణాళికలు, ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోవడానికి దోహదపడుతుంది. విద్యా మంత్రిత్వ శాఖలు, జిల్లా అధికారులు డేటాను ఉపయోగించి మెరుగైన విద్యా విధానాలను రూపొందించడానికి, విద్యార్థుల అభ్యసనాల ఫలితాలను మెరుగుపరచడానికి నిర్ణయాలు తీసుకోవడానికి ఈ వ్యవస్థ దోహదపడుతుంది. అయితే.. మారుమూల ఏజెన్సీ గ్రామాల్లో నివసిస్తున్న గొత్తికోయ గిరిజనులకు ఆధార్ నంబరు లేకపోవడంతో వారి పిల్లల డేటాను సేకరించడం సాధ్యం కాలేదని తెలుస్తోంది. పాలకులు ఈ సమస్యలపై దృష్టిసారించి గొత్తికోయల పిల్లల భవిష్యత్తు అంధకారం కాకుండా చూడాలని సర్వత్రా కోరుతున్నారు.

'ప్రజావాణి' రద్దు : కలెక్టర్ దివాకర

ములుగు కలెక్టరేట్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్టు కలెక్టర్ టీఎస్. దివాకర శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగదని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ములుగు టౌన్, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో ఆదివారం విద్యుత్ సరాపరాకు అంతరాయం ఉంటుందని ఏఈ బి.రవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మరమ్మతుల దృష్ట్యా 11 కేవీ ములుగు-1 ఫీడర్ పరిధిలోని కృష్ణాకాలనీ, కాలేజీ డీటీర్, రేడియాలజీ, శ్రీనివాసకాలనీ, ప్రగతి కాలనీ, లారీ ఆఫీసు, మంజునాథపురం, సాధన స్కూల్, గట్టంపల్లి, కొత్త కలెక్టర్ ఆఫీసు, పత్తిమిల్లులు, వివర్స్‌కాలనీ ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

ఏటూరునాగారం మండలంలో..

ఏటూరునాగారం (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని సంబంధిత శాఖ అధికారులు శనివారం తెలిపారు. ఐటీడీఏ పీవో ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు, సాధారణ మెయింటనెన్స్ పనుల దృష్ట్యా విద్యుత్ సరఫరాను నిలిపివేయ నున్నట్టు పేర్కొన్నారు.వై-జంక్షన్, తాళ్లగడ్డ, క్రాస్‌రోడ్డు ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని వివరించారు.

కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరిస్తాం



కాంగ్రెస్ బాకీ కార్డులను విడుదల చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కన్నాయిగూడెం, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరిస్తామని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుబ్బుల సమ్మయ్య అన్నారు. మండల కేంద్రంలో శనివారం జరిగిన పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పాలనకు వ్యతిరేకంగా రూపొందించిన 'బాకీ కార్డులను' విడుదల చేశారు. కాంగ్రెస్ మోసాలను ఎండగట్టేందుకు బాకీ కార్డు ఉద్యమాన్ని బీఆర్ఎ్ ప్రారంభించిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలని అన్నారు. ఎన్నికల ప్రచారం కోసం గ్రామాల్లోకి వచ్చిన ఆ పార్టీ నాయకులను నిలదీయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మఠం వెంకటేశ్, పూజారి కిషోర్, ఆకుల నారాయణ, కావేరి సంతోష్, కావేరి నర్సింగరావు, రాంబాబు, సుధాకర్, సంజీవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల పరామర్శ



మృతుల కుటుంబాన్ని పరామర్శిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఏటూరునాగారం, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర మంత్రి సీతక్క ఆదేశాల మేరకు కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు శనివారం పలువురు మృతుల కుటుంబాలను, అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించారు. శంకరాజుపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి సమ్మయ్య ఇటీవల మృతి చెందగా, దశదిన కర్మ కార్యక్రమానికి హాజరయ్యారు. మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంతే కాకుండా చిన్నబోయిపల్లి గ్రామంలో పార్టీ కార్యకర్త తిప్పని వెంకన్న మృతి చెందగా, ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడ ఇర్సవడ్ల వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు, రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్, మాజీ జడ్పీటీసీ నామా కరమ్ చందు గాంధీ, జిల్లా ఉపాధ్యక్షుడు ఎమ్డీ. ఖలీల్ ఖాన్, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్నఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులోకి యూరియా



కూపన్లు రాయిస్తున్న ఏవో, సీఈవో

కాటారం, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): మండలంలో గతంలో కన్నా యూరియా బస్తాల కోసం రైతులు ఉరుకులు, పరుగులు కాస్త తగ్గాయి. యూరియా బస్తాలు ఎక్కువగా అందుబాటులోకి వచ్చాయి. ఒక్కో రైతుకు మూడు, నాలుగు బస్తాలు లభించే అవకాశం దక్కింది. గారెపల్లి పీఏసీఎస్ గోడౌన్‌లో 550యూరియా బస్తాలు, ఆగ్రోస్ రైతు కేంద్రంలో 220బస్తాలు ఉండటంతో యూరియా కోసం రైతులు గుమిగూడారు. ఏవో పూర్ణిమ, పీఏసీఎస్ సీఈవో సతీష్ సిబ్బందితో కూపన్లు రాయించి బస్తాలను పంపిణీ చేయించారు. రెండు మూడు రోజుల్లో మరిన్ని ఎరువుల బస్తాలు అందుబాటులోకి రానున్నాయని ఏవో తెపారరు. సీజన్ ముగుస్తోందని రైతులు ఆందోళన చెందొద్దని అన్నారు.

మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శ

టేకుమట్ల, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ గ్రామాల్లో వేర్వేరు కారణాలతో ఇటీవల మృతి చెందిన వారి కుటుం బాలను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి శనివారం పరామర్శించారు. దుబ్యాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బిక్కినేని ఉమేందర్‌రావు తల్లి సుగుణమ్మ, రామకిష్టాపూర్(టి) గ్రామానికి చెందిన బందెల సమ్మక్క అనారోగ్యంతో మృతి చెందగా గండ్ర వెంకటరమణారెడ్డి వారి కుటుంబాలను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్ల రవి, మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, మాజీ ఎంపీపీ రెడ్డిమల్లారెడ్డి, ఆది రఘు, బందెల నరేష్, కొలిపాక రాజయ్య, ఉద్దమారి మహేష్, పోతనవేణి ఐలయ్య, మారం లింగారెడ్డి, కుమార్, శంకర్, రవీందర్, రాజు తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్‌లో ఇద్దరికి పదవులు



రాజబాపు



శ్రావణ్

కాటారం, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ మండల సోషల్ మీడియా ఇన్‌చార్జిగా ఎర్రగుంటపల్లి గ్రామానికి చెందిన మానెం రాజబాపు, పార్టీ మండల అధికార ప్రతినిధిగా గారెపల్లికి చెందిన జక్కు శ్రావణ్ నియమితులయ్యారు. వారికి బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్ట మధు ఆదేశాల మేరకు పార్టీ మండల ఇన్‌చార్జి జోడు శ్రీనివాస్, యూత్ మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, పార్టీ జిల్లా నాయకులు జక్కు రాకేష్, తోట జనార్దన్ నియామక పత్రాలు అందించారు. తమ నియామకానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి రాకేష్, పార్టీ మండల నాయకులకు రాజబాపు, శ్రావణ్ కృతజ్ఞతలు తెలిపారు.

బాధిత కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న పుట్ట మధు

కాటారం, అక్టోబరు 4(ఆంధ్రజ్యోతి): మండలంలో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు శనివారం పర్యటించారు. పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. కాటారం, గారెపల్లి గ్రామాల్లో రోడ్డు ప్రమాదాలు, అనారోగ్య కారణాలతో మృతిచెందిన మాచర్ల మల్లేష్, పంతకాని వినయ్, తోట చంద్రయ్య కుటుంబాలను పుట్ట మధు పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన తోట శేఖర్, రవిని పరామర్శించి ఆరోగ్యస్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి జోడు శ్రీనివాస్, యూత్ మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, బీఆర్ఎస్ జిల్లా, మండల నాయకులు జక్కు రాకేష్, తోట జనార్దన్, బాసాని రవి, ఊర వెంకటేశ్వర్ రావు, పంతకాని సడువలి, కొండగొర్ల వెంకటస్వామి, నరివెద్ది శ్రీనివాస్, జాడి శ్రీశైలం, తైనేని సతీష్, వంగల రాజేందర్, చీమల వంశీ, తోట సతీష్, రాజబాపు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

'స్థానిక' ఎన్నికలకు మేం సిద్ధం : బీఎస్పీ

టేకుమట్ల, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీ ఎస్పీ తరఫున అన్ని స్థానాలకూ అభ్యర్థులను బరిలోకి దింపుతు న్నామని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పొన్నం భిక్షపతి గౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ఎన్ని కల్లో అన్ని గ్రామాల నుంచి అభ్యర్థులను బీఎస్పీ పోటీ చేయించనుం దని పేర్కొన్నారు. రాజ్యాధికారం సాధించుకోవడానికి బహుజనులకు అవకాశం వచ్చిందని, దానిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. 92 శాతం ఉన్న బహుజనులే అన్ని స్థానాల నుంచి గెలిపొందేలా బీఎస్పీ కృషి చేస్తుందని పేర్కొన్నారు. రాజ్యాధికారంతోనే అణగారిన కులాలకు విముక్తి లభిస్తుందని, సమాజం మార్పు కోరుకునే వారంతా బీఎస్పీతో పని చేయాలని కోరారు.

కనకదుర్గమ్మ మాత నిమజ్జనం

వెంకటాపురం, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): మండలంలో కనకదుర్గమ్మ నిమజ్జనాన్ని శనివారం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజులపాటు అమ్మవారికి పూజలు నిర్వహించిన అనంతరం చివరిరోజు నిమజ్జనం చేశారు. మండల కేంద్రంలోని శివాలయం, రజక బజారు, పాత మార్కెట్ సెంటర్, వేపచెట్టు సెంటర్, పెరికవీధిలో ఏర్పాటు చేసిన అమ్మవారి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపు నిర్వహించి పా త్రాపురం పంచాయతీ పరిధిలోని పాలెంవాగులో నిమజ్జనం చేశారు.

● ఏటూరునాగారం (ఆంధ్రజ్యోతి): దేవీశరన్నవరాత్రుల్లో భాగంగా అమ్మవారికి భక్తులు తొమ్మిది రోజులు ఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని రామాలయం, కన్యకాపరమేశ్వరి నిర్మాణ స్థలంలో తదితర ప్రాంతాల్లోని దుర్గాదేవి నవరాత్రులను ఘనంగా నిర్వహించారు. అమ్మవారు రాజరాజేశ్వరి దేవిగా శనివారం భక్తులకు దర్శనమిచ్చారు. కాగా, అమ్మవారిని ప్రత్యేక రథాలు ఏర్పాటు చేసి ఊరేగించారు. మహిళలు, చిన్నారులు నృత్యాలు చేశారు. భవానిమాల దీక్షాదారులు పాటలు పాడుతూ ఊరేగింపును సాగనంపారు. అమ్మవారిని మండలంలోని ముల్లెకట్ట వంతెన వద్ద రాత్రి నిమజ్జనం చేశారు.

● మల్హర్ (ఆంధ్రజ్యోతి) : దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తాడిచర్ల గౌండ్లపల్లిలో ఏర్పాటు చేసిన దుర్గామాత నిమజ్జన కార్యక్రమం శనివారం వైభవంగా సాగింది. భక్తులతో పూజలు అందుకున్న అమ్మవారి నిమజ్జన కార్యక్రమానికి మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. మహిళలు మంగళహారతులివ్వగా మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో అమ్మవారి విగ్రహాన్ని ఊరేగించారు.

సీఎంను కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకుడు

భూపాలపల్లిటౌన్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని భూపాలపల్లికి చెందిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు బడితల ప్రసాద్ హైదరాబాద్‌లో కలిశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడంపై సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. దసరా వేడుకల సందర్భంగా ముఖ్యమంత్రి తన స్వగ్రామంలో ప్రత్యేక పూజలు చేసే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ప్రసాద్ హాజరయ్యాడు.



సీఎం రేవంత్‌రెడ్డితో బడితల ప్రసాద్

అరుణ వర్ణ శోభితం



మహదేవపూర్ మండలం కాళేశ్వరాలయం వద్ద ఓ మనోహర దృశ్యం ఆవిష్కృతమైంది. శనివారం సూర్యోదయం సమయంలో ఆకాశం ఎర్రగా మారి అద్భుతంగా కనిపించింది. ఆలయ గోపురం చుట్టూ ఈ దృశ్యాన్ని చూసిన వారందరూ ఎంతో అబ్బురపడ్డారు.

- మహదేవపూర్ (ఆంధ్రజ్యోతి)

ఆలయంలో అన్నదానం



ఆలయం ఆవరణలో అన్నదానం చేస్తున్న గండ్ర జ్యోతి

భూపాలపల్లిటౌన్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): భూపాలపల్లి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు ఆ దర్మకర్త గండ్ర జ్యోతి అన్నదానం చేశారు. సుమారు 200 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయంలో ప్రతి వారం అన్నదానం చేయడం భక్తులకు ఎంతో ఉపయోగపడుతుందని ఆమె అన్నారు.

'చౌక'బారు ట్రిక్కు!

(5వ పేజీ తరువాయి)

లబ్ధిదారులు బియ్యాన్ని ఎంతిస్తే అంతే ఇంటికి పట్టుకెళ్తున్నారని తెలుస్తోంది.

మౌనం వెనుక మర్మం ఏమి?

రేషన్ బియ్యం పంపిణీ చేసే కాంట్రాక్టర్ తమకు వేయాల్సిన బియ్యం కోటా కోత పెడుతున్నాడని ఆరోపిస్తున్న డీలర్లు ఇప్పటి వరకు ఆ వ్యక్తిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన దాఖలాలు లేవు. ఒకవేళా కాంట్రాక్టరే బియ్యాన్ని తక్కువగా పంపిస్తే రావాల్సిన కోటా తెప్పించుకోవాల్సిన డీలర్లు తమకేం పట్టనట్టు వ్యవహరించడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జిల్లాలో చిట్యాల గోదాం నుంచి భూపాలపల్లి డివిజన్, మహదేవపూర్ డివిజన్ నుంచి కాటారం డివిజన్‌కు ప్రతినెలా ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్ బియ్యాన్ని సరఫరా చేస్తున్నాడు. రేషన్‌డీలర్లు ప్రతినెలా తమకు రావాల్సిన రేషన్ కు కోటాకు సంబంధించి బయోమెట్రిక్ చేస్తారు. అనంతరం కాంట్రాక్టర్ వాహనంలో బియ్యాన్ని డీలర్లుకు పంపిస్తారు. రేషన్‌షాపులకు సరఫరా అయ్యే క్రమంలో తక్కువగా బియ్యం వస్తుండటంతోనే లబ్ధిదారులకు తరుగు పెడుతున్నట్లు రేషన్‌డీలర్లు వాదిస్తున్నారు. అయితే.. లబ్ధిదారులకు పంపించాల్సిన బియ్యాన్ని కాంట్రాక్టర్ దోచుకుంటే ఎందుకు మౌనం వహిస్తున్నారనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. కాంట్రాక్టర్, డీలర్లు కుమ్మక్కై లబ్ధిదారులను దోచుకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. రేషన్‌షాపుల్లో తనిఖీలు చేయాల్సిన అధికారులు తమకేం పట్టనట్లు వ్యవహరిస్తుండటంతో డీలర్లు యథేచ్ఛగా బియ్యంలో కోత పెడుతున్నారని తెలుస్తోంది.

కిలో రూ. 22 చొప్పున విక్రయం!

లబ్ధిదారులకు రావాల్సిన రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్న రేషన్ డీలర్లు, ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టరు బహిరంగ మార్కెట్‌లో అక్రమంగా అమ్ముకుంటున్నారనే ఆరోపణలున్నాయి. డీలర్ల వద్ద నిల్వ ఉన్న సన్న బియ్యాన్ని రేషన్ మాఫియా కిలోకు సుమారు రూ.22 చెల్లించి తీసుకువెళ్తున్నట్లు సమాచారం. ఈ బియ్యాన్ని జిల్లాలోని ఓ మిల్లర్ కొనుగోలు చేస్తున్నట్లు తెలిసింది. కాంట్రాక్టర్ సైతం ఇదే విధంగా బియ్యాన్ని పక్కదారి పట్టించి సొమ్ము చేసుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అక్రమంగా కొనుగోలు చేసిన ఆ మిల్లర్ ప్రభుత్వానికి సీఎంఆర్ రూపంలో చెల్లిస్తున్నట్లు సమాచారం. సివిల్ సప్లయ్ అధికారులు రేషన్‌షాపులు, గోదాముల్లో క్రమం తప్పకుండా తనిఖీ నిర్వహించి ఈ దందాకు అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు. ఇప్పటికైనా బియ్యం పక్కదారి పట్టకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

పలు చోట్ల భారీ వర్షం

భూపాలపల్లి టౌన్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): భూపాలపల్లి పట్టణంలో సుమారు గంటసేపు గాలిదుమారంతో వర్షం కురిసింది. గాలి దుమారంతో పాటు పిడుగులు పడడంతో విద్యుత్ స్తంబాలపై తీగలు తెగిపోయాయి. దీంతో రెండు గంటల పాటు విద్యుత్ అంతరాయం కలిగింది. అలాగే ప్రధాన రహదారిలో ఒక్కసారి రద్దీ స్తంభించిపోయింది. జనం భయాందోళనతో బయటికి రాలేకపోయారు. గిరాకీ పెద్దగా లేకపోవడంతో పలు దుకాణాలను మూసివేశారు.

● వాజేడు (ఆంధ్రజ్యోతి): మండలంలో శనివారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా ఆకాశంలో మబ్బులు కమ్ముకొని ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. అంతర్గత రోడ్లు, జాతీయ రహదారి జలమయమైంది. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. భారీ వర్షంతో మిర్చి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల వచ్చిన గోదావరి వరదలకు భారీగా నష్టం రాగా ప్రస్తుతం కురుస్తున్న వర్షానికి సైతం మిర్చి మొక్కలకు నష్టమేనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

●మల్హర్ (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రమైన తాడిచర్లతో పాటు మల్లారం, పెద్దతూండ్ల గ్రామాల్లో శనివారం మధ్యాహ్నం నుండి భారీ వర్షం కురిసింది. వర్షం వల్ల పత్తి, మిర్చి పంటకు నష్టం వాటిల్లుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం వల్ల తాడిచెర్ల ఓసీపీలో పాక్షికంగా బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయంది.

●కన్నాయిగూడెం (ఆంధ్రజ్యోతి): మండలంలో శనివారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన మోస్తరు వర్షం కురిసింది. దీంతో మిరప తోట పనులకు వెళ్లిన రైతులు, కూలీలు, వానలో తడుస్తూ పనులు చేసుకున్నారు. వర్షం ప్రభావంతో పంట చేళ్లల్లో పనులు చేసుకుంటున్న రైతులు కొంత ఇబ్బంది పడ్డారు.

● ఏటూరునాగారం రూరల (ఆంధ్రజ్యోతి): మండలంలో శనివారం జోరువాన కురిసింది. మండలంలో చిన్నబోయినపల్లి, రామన్నగూడెం, చల్పాక, అల్లంవారిఘణపురం, కొండాయి, శివాపురం, రాంనగర్ తదితర గ్రామాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వాన పడింది. ఆయా గ్రామాల్లో కురిసిన భారీ వర్షానికి గ్రామాల్లోని రోడ్లపైకి వరద నీరు భారీగా ప్రవహించింది. ఎడతెరిపి లేని వానలు మిర్చి రైతులను ఇబ్బందులకు గురి చేస్తోంది. వరుసగా కురుస్తున్న వర్షాలకు మిరప నారు మడులు కుళ్లిపోవడమే కాక మిరప పంట చేసేందుకు వీలు లేకపోవడంతో రైతులు అవస్థలు పడుతున్నారు.

ఆంధ్రజ్యోతి సదా మీ సేవలో...

దమ్మున్న వార్తలతో అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా !

పత్రికా పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా మాకు ఫోన్ చేసి చెప్పవచ్చును. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా వుంటారు.

సంప్రదించగలరు : జయశంకర్

Jayashankar Aco - 9985426984,
Bhupalpally SR - 8008795764
Mulugu SR - 9849245045, Eturunagaram
SR - 7673960447 ACM - 9985411664